అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 206 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 04 బుధవారం సెప్టెంబరు 2024 పేజీలు: 12 వెల: రూ. 6/-

# బాధ్యులు ఎవరు?



"ఇళ్లు, కార్యాలయాలు నిర్మించుకొని ఏళ్లు గడుస్తోంది. అన్ని డిపార్ట్‌మెంట్స్ నుంచి సరైన పద్ధతిలో పర్మిషన్స్ తీసుకున్నాం. అలా తీసుకున్నందుకే కదా కరెంట్ నుంచి నల్లా కనెక్షన్ వరకు అన్నీ ఇచ్చారు. మా కాలనీల్లో రోడ్లు కూడా వేశారు. మరి ఇన్నేళ్ల తర్వాత వచ్చి.. ఇప్పుడు నోటీసులు ఇచ్చి కూల్చేస్తామంటే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. నిజానికి చాలా బిల్డింగ్స్ బ్యాంకుల్లో లోన్లు తీసుకొని నిర్మించారు. ఇప్పటికి కూడా వాటికి ఈఎంఐలు చెల్లిస్తున్నారు. మరి ఇప్పుడా బిల్డింగ్స్ కూలిస్తే వారు ఉండేది ఎక్కడ? వారి అప్పుల సంగతేంటి? అనేది ఓ అంతు చిక్కని ప్రశ్న."

## అన్ని శాఖల అనుమతులతో నిర్మాణాలు....
## ఇప్పుడు అక్రమం అంటూ నోటీసులు, కూల్చివేతలు
## ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందా..
## లోన్లు, అప్పులు చేసి కట్టుకున్న ఇళ్లను కూల్చేస్తే ఎలా ?
## ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో ఎన్వోసీలు ఎలా ఇచ్చారు.
## బాధితులకు జరిగిన నష్టానికి బాధ్యులు ఎవరు

హైదరాబాద్, సెప్టెంబర్ 3 హైడ్రా చాలా కట్టడాలను నేలమట్టం చేసింది. ఇందులో కొన్ని ఇళ్లున్నాయి.. మరికొన్ని ఆఫీస్‌లున్నాయి. కన్వెన్షన్లు ఉన్నాయి.. కొన్ని కాలేజీ గేట్లున్నాయి. కానీ.. అది ఎవరిదైనా.. ఎవరికైనా.. ఏది కూల్చినా నష్టమే. అందులో ఎలాంటి డౌట్ లేదు. మరి వాళ్లలా కట్టడాలు నిర్మించడానికి కారణం ఎవరు? పర్మిషన్లు ఇచ్చింది ఎవరు? రోడ్లు వేసింది ఎవరు? కరెంట్ కనెక్షన్ ఇచ్చింది ఎవరు? ఇప్పుడు అవే కట్టడాలకు నోటీసులు ఇచ్చింది ఎవరు? కూల్చింది ఎవరు?ఈ ప్రశ్నలకు సమాధానాలు మిగతా 2లో

# నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు

## ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ



రాష్ట్రంలో మరో ఇవాళ, రేపు పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. 2

జాతీయ విపత్తు

# ఎక్కడా ప్రకటించడం లేదు

- ఎస్‌డీఆర్‌ఎఫ్‌లో ఉన్న రూ.1,345 కోట్లను వినియోగించాలి"
- తెలుగు రాష్ట్రాలకు కేంద్రం అండగా ఉంటుంది
- మృతుల కుటుంబాలకు కేంద్ర రూ.3లక్షల సాయం
- 17న ఎప్పటిలాగా విమోచన దినం నిర్వహిస్తాం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



రాష్ట్రంలో ప్రధానంగా పదకొండు జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వర్షాలు, వరదల వల్ల చాలావరకూ ఆస్తులు కోల్పోవడం, పంట నష్టం వాటిల్లిందని వివరించారు. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నివేదిక ఆధారంగా కేంద్ర బృందాలు వచ్చి సమీక్షిస్తాయని వివరించారు. 2

అమీన్‌పూర్‌లో

# అక్రమ నిర్మాణాలపై కొరడా

## ఐలాపూర్ తండాలో భారీ ఎత్తున కూల్చివేతలు



అమీన్‌పూర్‌లో అక్రమ నిర్మాణాలపై కొరడా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్ తండా పంచాయతీ పరిధిలో మంగళవారం అధికారులు అక్రమ కట్టడాలుగా పేర్కొంటూ కూల్చివేతలు చేపట్టారు. కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో అక్రమ కట్టడాలతోపాటు సర్వే నంబర్ 462ని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన కట్టడాలను తహసీల్దార్ రాధా ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మధ్య నేలమట్టం చేశారు. 2

# బీఆర్ఎస్ నేతలపై దాడి

- ఖమ్మం పర్యటనలో దౌర్జన్యం
- కాన్వాయ్‌పై రాళ్లతో, కార్యకర్తలపై కర్రలతో వీరంగం
- హరీశ్‌రావు, పువ్వాడ అజయ్ కార్ల అద్దాలు ధ్వంసం
- బీఆర్ఎస్ యువనేత సంతోష్‌రెడ్డికి తీవ్ర గాయాలు

2



# అప్రమత్తతో పెద్ద నష్టం తప్పింది

- రాష్ట్రవ్యాప్తంగా రూ. 5430 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది
- విపత్తుకు కారణమైన మున్నేరు రిటైనింగ్ వాల్ పై త్వరలో నిర్ణయం
- కెసిఆర్ కుటుంబం వద్ద లక్ష కోట్ల రూపాయలున్నాయి..
- ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 2000 కోట్లు ఇవ్వొచ్చు గా..
- హరీశ్ రావు ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు భజన చేస్తున్నాడు
- హరీశ్ రావు వస్తే నిజ నిర్ధారణ కమిటీ వేస్తా
- ఈటెల రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం మాని కేంద్ర నుంచి నిధులను తెప్పించు
- వరద నీటిలో కొట్టుకుపోయిన యువ శాస్త్రవేత్త కుటుంబాన్ని పరామర్శించిన సిఎం
- ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మహబూబాబాద్ సెప్టెంబర్ 3 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు సోమవారం రోడ్డు మార్గంలో ఖమ్మం వెళ్లారు. మంగళవారం ఉదయం మహబూబాబాద్ జిల్లాలో వరద నీటిలో కొట్టుకుపోయిన యువ శాస్త్రవేత్త కుటుంబాన్ని పరామర్శించారు. ఆ తర్వాత ముంపు ప్రాంతాల్లో పర్యటించి మాట్లాడుతూ ప్రభుత్వం అప్రమత్తం వల్లే పెద్ద నష్టం తప్పిందని అన్నారు. కృష్ణ, ఖమ్మం జిల్లాలు పక్కపక్కనే కవల పిల్లలాగే ఉంటాయని వివరించారు. కృష్ణా జిల్లాలో మిగతా 2లో

# ఫార్మా సిటీ ఉందా? లేదా?

## ప్రభుత్వ వివరణ కోరిన హైకోర్టు



ఫార్మా సిటీ ఉన్నదా? లేదా? రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో ఫార్మా సిటీ ఉన్నదో లేదో చెప్పాలని, దీనిపై 6 లోగా రాతపూర్వక వివరణ ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఫార్మా సిటీ రద్దయినట్టు పత్రికల్లో వచ్చిన కథనం ఆధారంగా తాము నిర్ణయానికి రాలేమని తేల్చిచెప్పింది. 2

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## అప్రమత్తతో పెద్ద నష్టం తప్పింది..

కంటే ఖమ్మం జిల్లాలోనే రికార్డు స్థాయిలో 42 సెమీ. వర్షపాతం నమోదయిందన్నారు. అందుకే విపరీత నష్టం వాటిల్లిందన్నారు. విపత్తుకు కారణమైన మున్నేరు రిటైనింగ్ వాల్ పై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. త్వరలో ఇంజినీర్లతో చర్చిస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) ప్రభుత్వ హయాంలోనే మిషన్ కాకతీయ పథకంలో భారీగా దోపిడీ జరిగిందన్నారు. అందుకే ఈ స్థాయిలో చెరువులు తెగాయని ఆరోపించారు. వర్షం, వరద కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ప్రకటించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా రూ. 5430 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం అంచనా. తెలంగాణ రాష్ట్రానికి సాయం చేయాలని రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతిపక్షాలపై ఆయన మండిపడ్డారు. కెసిఆర్ కుటుంబం వద్ద లక్ష కోట్ల రూపాయలున్నాయని, ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 2000 కోట్లు ఇవ్వొచ్చు కదా అన్నారు. అమెరికాలో కెటిఆర్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. హరీశ్ రావు ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు భజన చేస్తున్నాడని విమర్శించారు. త్వరలో అందరి లెక్కలు తీస్తానని, ఖమ్మంలో పువ్వాడ అజయ్ ఆక్రమణల గుట్టు తేలుస్తానని, హరీశ్ రావు వస్తే నిజ నిర్ధారణ కమిటీ వేస్తానని సవాల్ విసిరారు. ఈటెల రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం మాని కేంద్ర నుంచి నిధులను తెప్పించి, చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు.

## అమీన్‌పూర్‌లో అక్రమ నిర్మాణాలపై కొరడా

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 3:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్ తండా పంచాయతీ పరిధిలో మంగళవారం అధికారులు అక్రమ కట్టడాలుగా పేర్కొంటూ కూల్చివేతలు చేపట్టారు. కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో అక్రమ కట్టడాలతోపాటు సర్వే నంబర్ 462ని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన కట్టడాలను తహసీల్దార్ రాధా ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మధ్య నేలమట్టం చేశారు. మంగళవారం తెల్లవారుజామున రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పోలీస్ బలగాలతో వచ్చి కూల్చివేతలు చేపట్టారు. 462 సర్వే నంబర్‌లో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డికి సంబంధించిన నిర్మాణాలను కూలుస్తున్నట్టు సమాచారం అందుకొన్న కార్యకర్తలు, అనుచరులు అక్కడికి చేరుకొని రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. పూర్తిస్థాయి సర్వే నిర్వహించిన తరువాతే కూల్చివేతలు చేపట్టాలని చైర్మన్ పాండురంగారెడ్డి ఆందోళనకు దిగారు. ఏదైనా ఉంటే కోర్టులో తేల్చుకోండి అంటూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అదే సర్వే నంబర్‌లో ఫ్యూజన్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు సంబంధించిన ప్లేగ్రౌండ్‌తోపాటు ప్రహరిని ధ్వంసం చేశారు.

## ఫార్మా సిటీ ఉన్నదా? లేదా?

**హైదరాబాద్, సెప్టెంబర్ 3** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో ఫార్మా సిటీ ఉన్నదో లేదో చెప్పాలని, దీనిపై 6 లోగా రాతపూర్వక వివరణ ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఫార్మా సిటీ రద్దయినట్టు పత్రికల్లో వచ్చిన కథనం ఆధారంగా తాము నిర్ణయానికి రాలేమని తేల్చిచెప్పింది. ఫార్మా సిటీ ఏర్పాటు నిమిత్తం సేకరించిన భూముల పరిహార అవా ర్డు చెల్లదని గతంలో సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చినందున తమ భూములపై ఉన్న ఆంక్షలను రద్దు చేయాలని కోరుతూ మేడిపల్లికి చెందిన 49 మంది దాఖ లు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ మంగళవారం విచారణ జరిపారు. ఫార్మా సిటీ భూసేకరణ కోసం 2017లో జారీచేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించకుండానే పరిహార అవార్డు నోటిఫికేషన్ ఇవ్వడాన్ని తప్పుపడుతూ నిరుడు సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారని పిటిషనర్ల తరఫు న్యాయవాది చెప్పారు. ప్రభుత్వం ఫార్మా సిటీని రద్దు చేసినట్టు పత్రికల్లో కథనాలు వచ్చాయని, దీంతో రైతుల భూములపై ఆంక్షలను ఎత్తివేసి, మ్యుటేషన్లకు వీలుకల్పించాలని కోరారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది దివ్య ప్రతివాదన చేస్తూ.. పి టిషనర్లు వాస్తవాలు చెప్పలేదని, పత్రిక ల్లో వచ్చిన కథనాల ఆధారంగా అసత్యాలతో కోర్టుకు వచ్చారని తెలిపారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ.. అసలు ఇంత కీ ఫార్మా సిటీ ఉన్నదో? లేక రద్దయిందో చెప్పాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అప్పటి వరకు ఈ పిటిషన్‌లోని అంశాల జోలికి వెళ్లబోమని స్పష్టం చే స్తూ.. విచారణను 6కు వాయిదా వేశారు.

## బాధ్యులు ఎవరు ?

తెలియాలి. ఎందుకంటే ఇప్పుడు నోటీసులు అందుకున్న వారిలో మెజారిటీ ప్రజలు ఒకే ప్రశ్న వేస్తున్నారు. మేము ఇక్కడ ఇళ్లు, కార్యాలయాలు నిర్మించుకొని ఏళ్లు గడుస్తోంది. అన్ని డిపార్ట్‌మెంట్స్ నుంచి సరైన పద్ధతిలో పర్మిషన్స్ తీసుకున్నాం. అలా తీసుకున్నందుకే కదా కరెంట్ నుంచి నల్లా కనెక్షన్ వరకు అన్నీ ఇచ్చారు. మా కాలనీల్లో రోడ్లు కూడా వేశారు. మరి ఇన్నేళ్ల తర్వాత వచ్చి.. ఇప్పుడు నోటీసులు ఇచ్చి కూల్చేస్తామంటే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. నిజానికి చాలా బిల్డింగ్స్ బ్యాంకుల్లో లోన్లు తీసుకొని నిర్మించారు. ఇప్పటికి కూడా వాటికి ఈఎంఐలు చెల్లిస్తున్నారు. మరి ఇప్పుడా బిల్డింగ్స్ కూలిస్తే వారు ఉండేది ఎక్కడ? వారి అప్పుల సంగతేంటి? అనేది ఓ అంతు చిక్కని ప్రశ్న. మరి ప్రభుత్వం దీనిపై ఫోకస్ చేస్తుందా? లేదా? నిజానికి దీనికి అసలు కారణం ఈ కట్టడాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారిదే. ఎందుకంటే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకపోతే అసలు కట్టడాలు కట్టేవారే కాదు. అప్పుడు కూల్చాలన్న ఆలోచనే ఉండదు కదా. మరి పర్మిషన్‌లు ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తారా? అనే ప్రశ్నలు వచ్చాయి. అయితే ప్రభుత్వం కూడా వారిపై కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. కానీ అదొక్కటే సరిపోదు.. ఎందుకంటే ఈ కూల్చివేతల వల్ల నష్టపోయిన వారికి తగిన నష్టపరిహారం కూడా వారే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే మరో అధికారి ఇలాంటి అనుమతులు ఇచ్చేందుకు వణికిపోతాడు. ఒక్క అధికారులు మాత్రమే కాదు.. యజమానులకు ఈ ప్లేస్‌లు కట్టబెట్టిన వెంచర్ ఓనర్లను కూడా బాధ్యులను చేయాలి. తప్పుడు పత్రాలు సృష్టించి.. అధికారులను మ్యానేజ్ చేసి అనుమతులు సాధించి వెంచర్లు వేశారు. ఆ తర్వాత లబ్ధిదారులకు అమ్మి సొమ్ము చేసుకొని నోట్ల కట్టలు జేబులో కుక్కుకొని చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు తమకేం సంబంధం లేదన్నట్టుగా ఉంది వారి వ్యవహారం. కాబట్టి.. వారిని కూడా బాధ్యులను చేసి చర్యలు తీసుకోవాల్సిందే. వారి నుంచి కూడా డబ్బులను రికవరీ చేయాల్సిందే. ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. ఇలా కూల్చివేతల కారణంగా రోడ్డు మీద పడే వారి పరిస్థితి ఏంటి? అక్రమంగా నిర్మాణాలు చేసిన వారిని నిర్మోహమాటంగా పక్కన పెట్టండి. కానీ.. అన్ని అనుమతులు తీసుకొని ఇప్పుడు ఇరుక్కుపోయిన వారి పరిస్థితి ఏంటి? వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందా? అనే ప్రశ్నలు వస్తున్నాయి. నిజానికి అక్రమంగా అనుమతిలిచ్చిన అధికారుల లిస్ట్ ఇప్పటికే ప్రిపేర్ అవుతోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీయే, రిగేషన్, రెవెన్యూ, కొన్ని మున్సిపాలిటీల అధికారులది చాలా కీలకపాత్ర. ఎఫ్టీఎల్ , బఫర్ జోన్లలో నిర్మాణాలకు గతంలో ఎన్వోసీలు ఇచ్చారు. కొన్నింటికి నకిలీ ఎన్వోసీలు అని తెలిసి కూడా అనుమతులిచ్చారు. వీరిలో ప్రస్తుతం ఇంకా బాధ్యతలు నిర్వహిస్తున్నవారు ఉన్నారు.. రిటైర్ అయినవారు కూడా ఉన్నారు. ఇప్పుడు వీరందరి లిస్ట్ తయారు చేసి చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతోంది ప్రభుత్వం. దీంతో అధికారుల్లో టెన్షన్ మొదలైంది. నిజానికి ఇప్పటికే కొంతమంది అధికారులపై కేసులు కూడా నమోదయ్యాయి. బాచుపల్లి తహశీల్దార్ గా పనిచేసిన పూల్ సింగ్ చౌహాన్. నిజాంపేట నగరపాలక సంస్థ కమిషనర్ గా పనిచేసిన రామకృష్ణారావు. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన సుధాంశు. ఇలా మొత్తం ఆరుగురిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరు చేసిన ఘనకార్యాలు ఏంటంటే.. శిఖం భూమిని పట్టాభూమిగా చూపుతూ తప్పుడు నివేదికలు ఇవ్వడం. లే అవుట్ లకు అక్రమంగా అనుమతులు మంజూరు చేయడం. చెరువు స్థలాన్ని ప్రైవేట్ భూమిగా పేర్కొంటు రిపోర్ట్ ఇవ్వడం. ఇక చెరువు భూముల్లో నిర్మాణాలు జరుగుతున్నా చూసి కూడా పట్టించుకోకపోవడం.. ఇలా అనేక ఫిర్యాదులు ఉన్నాయి. నిజానికి ఇది మంచి చర్యే. అదే సమయంలో రోడ్డు మీద పడుతున్న వారి సంగతి కూడా ఆలోచిస్తే మరింత బాగుంటుంది.

## పలు జిల్లాల్లో భారీ వర్షాలు !

**హైదరాబాద్**: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు, రేపు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశం ఉందని ఐఎండీ సంచాలకులు ప్రకటించారు .నేడు కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ శాఖ సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. మధ్యవిదర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్న ప్రస్ఫుటమైన అల్పపీడన ప్రాంతం, ప్రస్తుతం అల్పపీడన ప్రాంతంగా బలహీన పడి పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొన్నారు. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు ఆవరించి ఉందని వాతావరణ శాఖ సంచాలకులు వివరించారు. మహారాష్ట్ర నుంచి భారీగా వరద ఉత్తర తెలంగాణను ముంచెత్తుతోంది. రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి వద్ద త్రివేణి సంగమం వరద ప్రవాహం పెరుగుతోంది. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య ఉన్న బ్రిడ్జిని ఆనుకుని ప్రవాహం కొనసాగుతుంది. అధికారులు మహారాష్ట్రకు రాకపోకలు నిలిపివేసారు.

## జాతీయ విపత్తు ఎక్కడా ప్రకటించడం లేదు

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రధానంగా పదకొండు జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వర్షాలు, వరదల వల్ల చాలావరకూ ఆస్తులు కోల్పోవడం, పంట నష్టం వాటిల్లిందని వివరించారు. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నివేదిక ఆధారంగా కేంద్ర బృందాలు వచ్చి సమీక్షిస్తాయని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని ఎప్పటిలానే అధికారికంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. విపత్కర సమయంలో తెలుగు రాష్ట్రాలకు కేంద్రం అండగా ఉంటుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్? రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో విలయం సృష్టించిన వర్షాల ధాటికి నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నివేదిక ఆధారంగా కేంద్ర బృందాలు వచ్చి సమీక్షిస్తాయని తెలిపారు. ప్రధానంగా పదకొండు జిల్లాల్లో వర్షాల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దురదృష్టవశాత్తు కొంత మంది ప్రాణాలు కూడా కోల్పోయారని కేంద్రమంత్రి విచారం వ్యక్తంచేశారు. వర్షాలు, వరదల వల్ల ఆస్తులు కోల్పోవడం, పంట నష్టం భారీగా వాటిల్లిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే వరద ప్రభావంపై ప్రధాని మోదీ, అమిత్ షా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడారని వివరించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించినట్లు వెల్లడించారు. ఏపీ, తెలంగాణలో నెలకొన్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు కేంద్రం సమీక్ష చేస్తుందన్న ఆయన, ఇప్పటికే దెబ్బతిన్న జాతీయ రహదారులను మరమ్మత్తు చేయాలని ప్రధాని కార్యాలయం ఆదేశించిందని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్‌లో రూ.1,345 కోట్లు ఉన్నాయి : ప్రకృతి వైపరీత్యం జరిగినప్పుడు ఎవ్వరిపైన విమర్శలు చేయకుండా అందరూ సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కేంద్రమంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముంపు ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు పర్యటించి ఆహారం, తాగునీరు అందిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ రూ.1345 కోట్లు ఉందని, ప్రెజెంట్? ఆ ఫండ్?ను ఉపయోగించి వరద బాధితులను ఆదుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ నేతలపై దాడి

**ఖమ్మం :** మున్నేరు వరద ముంపునకు గురైన నిరాశ్రయులను పరామర్శించి భరోసా కల్పించేందుకు ఖమ్మం జిల్లాలో మంగళవారం పర్యటించిన బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులపై కాంగ్రెస్ పార్టీ గూండాలు కొందరు దాడులకు దిగారు. వరద సహాయక చర్యల్లో ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరి 24 గంటలు కూడా కాకముందే.. సహాయక చర్యల కోసం, బాధితులకు భరోసా ఇచ్చేందుకు వచ్చిన బీఆర్ఎస్ కీలకనేతలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. ఉదయం 11 గంటలకు పాలేరు నియోజకవర్గం, కరుణగిరిలో ఉన్న రాజీవ్ స్వగృహ కాలనీలోని వరద బాధితులను మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు. అనంతరం ఖమ్మంలోని బొక్కలగడ్డ, మంచికంటినగర్, సారథినగర్ ప్రాంతాల్లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బాధితులను పరామర్శించారు. ఈ క్రమంలో మంచికంటినగర్‌లో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను రెచ్చగొట్టారు. బీఆర్ఎస్ నేతలు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తుండడం, సహాయక చర్యల్లో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని, కేసీఆర్ హయాంలోనే తమకు సత్వర న్యాయం లభించిందని, పువ్వాడ తమను ఆదుకున్నారని బాధితులు చెప్తుండడంతో తట్టుకోలేకపోయిన కాంగ్రెస్ గూండాలు కయ్యానికి కాలుదువ్వారు. తొలుత నిత్యావసర సరుకుల పంపిణీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. గమనించిన హరీశ్‌రావు తదితరులు సంయమనం పాటించాలని బీఆర్ఎస్ కార్యకర్తలను కోరారు.

పువ్వాడ కారు అద్దాలు ధ్వంసం

మంచికంటినగర్ ఆర్చి వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు అకస్మాత్తుగా దాడిచేసి పువ్వాడ కారు అద్దాలను ధ్వంసం చేశారు. ఆ సమయంలో కారులో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఉన్నారు. వరద బాధితులు వారికి ఎదురుతిరిగి 'మీరు ఎలాగూ రారు.. వచ్చిన వారినీ రానివ్వరా?' అని వాగ్వాదానికి దిగారు. హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వరరెడ్డి, అజయ్‌కుమార్, వద్దిరాజు, కేపీ వివేకానంద, శంభీపూర్‌రాజు, కౌశిక్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య తదితరులకు వరద బాధితులు రక్షణకవచంగా నిలిచారు. దీంతో మరింతగా రగిలిపోయిన దుండగులు వరద బాధితులపై దాడిచేశారు. ఈ ఘటనలో ఒకరి తలపగిలి గాయాలయ్యాయి. కారులో తిరిగి వెళ్తున్న హరీశ్‌రావు బృందంపై మంచికంటినగర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు మరోమారు దాడికి తెగబడ్డారు. పెద్ద బండరాయితో ఆయన కారుపై దాడిచేసి అద్దాన్ని ధ్వంసం చేశారు.

అక్షర విజేత

# గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

– మర్కుక్ ఎస్సై దామోదర్



**అక్షర విజేత గజ్వేల్:** మర్కుక్ మండలంలో అన్ని గ్రామాలలో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని మర్కుక్ సబ్ ఇన్స్పెక్టర్ దామోదర్ స్పష్టం చేశారు.గణేష్ మండపాల నిర్వహకులు విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ ద్వారా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని,ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు,ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని,రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు.గణేశుడిని నిలబెట్టేవారు పాటించాల్సిన నిబంధనలు పోలీస్ పర్మిషన్ తప్పనిసరి,కరెంట్ కనెక్షన్ కోసం డిడి అవసరం.విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి,మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలి, డీజేలకు అనుమతి లేదు,రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలి,సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు,ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని,పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలి,ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి,వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం జరిగేందుకు అవకాశం ఉంటుంది,కావున ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి,గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం,విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు అని తెలిపారు.

# అదితి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

**అక్షర విజేత గజ్వేల్** :గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్



తిరుమల్ రెడ్డి, ఆధ్వర్యంలో మంగళవారం రోజు అదితి హాస్పటల్ ప్రజ్ఞాపూర్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరంలో దాదాపు 163 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు చెకప్ చేసి అవసరమైన వారికి మందులు టానికులు ఉచితముగా పంపిణీ చేశారు. ఈ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు మరియు హెల్త్ ఇన్సూరెన్స్ లు గుర్తింపు గలవు. కార్యక్రమంలో వైద్యులు డి ఆర్ . అక్షిత, మార్కెటింగ్ మేనేజర్ కళ్యాణ్ సాయి, తేజ, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డు అందుకున్న పిన్నింటి రత్నం



**అక్షర విజేత, కొమురవెల్లి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గిద్దె గళం సంస్థ గిద్దె రాం నర్సయ్య నిర్వహించిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ అవార్డుల ప్రధానోత్సవంలో కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ప్రజా ఉద్యమ గాయకులు సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం కు గిద్దె గళం సంస్థ కార్యక్రమ నిర్వాకులు గట్టగల్ల సంజీవ మరియు జనగామ జిల్లా విద్యాధికారి రాము చేతుల మీదుగా జనగామ జిల్లా కేంద్రంలో గద్దర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కళాకారుడు పిన్నింటి రత్నం మాట్లాడుతూ ఒక సామాజిక వేత్త, విప్లవకారుడు,ప్రజా యుద్ధ నౌక ప్రజాగాయకుడు దివంగత గద్దర్ అన్న అవార్డు నాకు రావడం నా జీవితంలో మరువురానిది అని తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతిభావంతులైన కవులను కళాకారులను ఉద్యమ ప్రముఖులను గుర్తించి గిద్దె గళం సంస్థ గద్దర్ అవార్డుల కార్యక్రమం నిర్వహించారని ఉమ్మడి చేర్యాల ప్రాంతం నుండి గద్దర్ అవార్డుకు నన్ను ఎంపిక చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ అవార్డు రావడంపట్ల సారథి కళాకారుల జిల్లా అధ్యక్షులు కళాంజలి రాజేశన్న, శృతి జానపద కళాసమితి అధ్యక్షులు పిన్నింటి దాసు, శ్యామ్ సింగర్, పస్నూరు శ్రీనివాస్, కెమిడి కనకరాజు, సంజీవ్ నాయక్, సోమన్న, పిన్నింటి సాయిలు, కవులు కళాకారులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతును రాజు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

– ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్:** డిండి ప్రాజెక్టు నుండి చందంపేట,నేరేడు గొమ్ము మరియు దేవరకొండ మండలాల్లో ఉన్న కుంటలను నింపడానికి నేడు డిండి మండల పరిధిలోని కామేపల్లి గ్రామం వద్ద కాల్వ ద్వారా నీటిని విడుదల చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచామని, వ్యవసాయాన్ని పండుగల మారుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మూతపడ్డ హాస్టల్స్ ను తెరిపించాలి



**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా మూతపడ్డ హాస్టల్స్ ను తిరిగి ప్రారంభించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు స్థానిక చేర్యాల మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ గతంలో మూత పడి బిసి హాస్టల్ కి షిఫ్ట్ అయ్యిందని బిసి హాస్టల్ భవనం లో ఎస్సీ హాస్టల్ ప్రస్తుతం నడుస్తుంది అని ఎస్సీ హాస్టల్ కి సంబంధించిన స్థలంలో గతంలో మూతపడ్డ ఎస్సీ విద్యార్థునుల హాస్టల్ ఏర్పాటు చేయాలని , నూతనంగా పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటుకు చేర్యాల లో అవకాశం ఉందని కానీ అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని అలాగే మద్దూర్ లో ఎస్సీ బీసీ హాస్టల్స్ విద్యార్థులు లేరనే సాకుతో మూసి వేశారని కావున తిరిగి తెరిపించాలని డిమాండ్ చేశారు దుల్మిట్ట లో ఉండే ఎస్సీ హాస్టల్ శిథిలావస్థకు దగ్గరగా ఉందని మూసి వేసారని హాస్టల్స్ మూసివేయడానికి తెర వెనుక హాస్టల్ వార్డెన్ ల ప్రమేయం ఉందని ఎక్కువ మంది విద్యార్థులు ఉంటే అధిక డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో వార్డెన్ లు ఉన్నారని వారిపైన చర్యలు తీసుకోవాలి ఉన్నత అధికారులు స్పందించి మూసివేసిన హాస్టల్ లని తెరిపించే వరకు పోరాటం ఆగదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ డివిజన్ నాయకులు అరవింద్ మధు పాల్గొన్నారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అక్షర విజేత, మోర్తాడ్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాల్కొండ నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ మోర్తాడ్ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ కోరారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసమైతే తప్పా బయటకు రాకుదని, ప్రయాణాలు కూడా వాయిదా వేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇక కాలువలు, వరదలు వచ్చే పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# సీఎంఆర్ఎఫ్ పథకాన్ని నిరంతరం కొనసాగించాలి.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** సీఎంఆర్ఎఫ్ పథకాన్ని నిరంతరం కొనసాగించాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన జిల్లాలో వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన 23 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా మంజూరు అయి న 8,56,500 రూపాయల విలువ గల చెక్కు లను నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు వరం లాంటిది అన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందని అన్నారు. సీఎం ఆర్ ఎఫ్ పథకాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపో యిన చెక్ లను రిలీజ్ చేసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు సహాయం చేశారన్నారు. ఈ పథకాన్ని నిరంతరం కొనసాగిస్తూ పేద ప్రజలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రజిత వెంకట్ రెడ్డి , పాదూరి ఇంద్రసేనారెడ్డి నాగుల వంచ వెంకటేశ్వర రావు, సైదులు గౌడ్, సత్య నారాయణ, బొంత శ్రీను, యాదగిరి, పాల్గొన్నారు.



అక్షర విజేత

## పోషణ ఆహారంపై అవగాహన కార్యక్రమం



**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని జమ్మి గూడెం సెక్టార్లలో నారం వారి గూడెం కాలనీ పాపిడి గూడెం గ్రామం కేశప్ప గూడెం గ్రామం అంగన్వాడి కేంద్రాలలో సెక్టార్ సూపర్వైజర్ జె వరలక్ష్మి ఆధ్వర్యంలో. అందరికీ కమ్యూనిటీ భాగస్వామ్యం చేస్తూ ప్రతి ఇంటికి పోషణ ఆహారంపై అవగాహన కల్పిస్తూ ప్రతి లబ్ధిదారునికి ఇంటి పరిశుభ్రత మరి పరిసరాల పరిశుభ్రత పిల్లల బరువులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ. ఈసీసీఈ గురుకులంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను ఫ్రీ ప్రైమరీ స్కూల్ గా రూపొందించబడుతుందని. ప్రతి ఒక్క బిడ్డను అంగన్వాడీ స్కూల్లో విద్య అభ్యసించే విధంగా నూతన జాతీయ విద్యా విధానంలో అమల్లోకి వచ్చిందని. పిల్లలకు కొత్త సిలబస్ నేర్పించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు. అంగన్వాడి టీచర్లు టి శాంత కుమారి.ఏఎన్ఎం. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు



**అక్షరవిజేత కోదాడ**కోదాడలోని నయా నగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో కోదాడ, సూర్యపేట ఖమ్మం, విజయవాడ, వరద బాధితుల కొరకు నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వరద బాధితులు త్వరగా నిలదొక్కుకోవాలని దేవుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వంటే పాక జానకి యేసయ్య, యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు పాస్టర్ ఏసయ్య ఉపాధ్యక్షులు డేవిడ్ రాజారావు, కోఆర్డినేటర్ ఎం సుందర్రావు పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్ కోదాడ నియోజకవర్గం సెక్రటరీ రాజేష్ అనంతగిరి మండల అధ్యక్షులు డేనియల్ , హారిగోన్స్ సామ్యూల్ శిబా శాలిని మోజస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బండారి పరమేష్

**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం ప్రకటించింది ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు 12 మంది డైరెక్టర్లను నియమించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా గండివేట్ గ్రామానికి చెందిన బండారి పరమేష్ వైస్ చైర్మన్గాంధారికి చెందిన ఆకుల లక్ష్మన్ ను నియమించారు.



# సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

తలదించుకొని చదువు తలెత్తుకొని బతుకు

అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు

విద్యార్థి దశ చాలా కీలకం సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారు

చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు

గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు

నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది

తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకొని ఇష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి

చేర్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈ విటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సీఐ ఎల్ శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం



**అక్షర విజేత, కొమురవెల్లి:** చేర్యాల సిఐ శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు కానీ షీ టీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ గురించి పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం ప్రతి కళాశాల స్కూళ్లలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు ఎవరికైనా ఏదైనా ఇబ్బంది ఈ బాక్స్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ నిరేష్, కాలేజ్ హెచ్ఓడి మహతి అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం సహాయనిది చెక్కులు అందజేత. .

**అక్షర విజేత గజ్వేల్ :** పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన రాగుల కనకయ్య, పీ నర్సింలు అనారోగ్యం కారణంగా హాస్పటల్ చేరారు. హాస్పటల్ లో అధికంగా డబ్బులు ఖర్చు కాగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి మాజీ మంత్రి హరీష్ రావు.ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేయగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రాగుల కనకయ్య కు ? 60,000/- రూపాయలు.పి ,నర్సింలు కు ? 43,500/- రూపాయలు మంజూరు అయ్యాయి మంజూరు అయిన చెక్కులను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం లో సీఎం రిలీఫ్ అప్లై చేసిన వెంటనే నెలరోజుల లోపు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేది అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బుద్ద నాగరాజు, మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య, గణేష్,భాస్కర్, మల్లేశం, మహేష్,సత్యం,భాస్కర్,శ్రీను,అలిమ్,బాబు, కనకయ్య, పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంట్ ను జిపి ద్వారా నిర్వహించాలి

**అక్షర విజేత గజ్వేల్** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ ను గ్రామ పంచాయతీ ద్వారా మరమ్మతులు చేయించి పంచాయతీ ద్వారానే ఫిల్టర్ వాటర్ అందించాలని బిఆర్ఎస్ నాయకులు కోరుతూ మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ప్రవీణ్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి తిగుల్ పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య, మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం చాగళ్ల నరేంద్ర ట్రస్టు ద్వారా గ్రామంలో వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేశారు. అప్పటినుండి గ్రామ పంచాయతీ సంబంధించిన భవనంలో ప్రభుత్వ బోరు మోటార్ సాయంతో విద్యుత్ బిల్లులు కూడా పంచాయతీ చెల్లిస్తూ దాని ద్వారా వచ్చిన ఆదాయం జిపిలో జమచేయకుండా మరమ్మతులు పేరుతో గత సర్పంచ్ స్వంతానికి వాడుకున్నారని ఆరోపించారు. ఇటీవల వాటర్ ఫిల్టర్ మిషన్ చెడిపోవడంతో వారం పది రోజులుగా గ్రామంలో ఫిల్టర్ వాటర్ అందక పోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పంచాయతీ అధికారులు వాటర్ ఫిల్టర్ ను స్వాధీనం చేసుకొని గ్రామపంచాయతీ ద్వారా వాటర్ ప్లాంట్ ను నిర్వహించాలని కోరారు. లేనిచో వాటర్ ప్లాంట్ కు వేలంపాట వేసి నిర్వహించాలని, దీంతో గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఏస్ గ్రామ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు ఎల్లారెడ్డి, ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు అశోక్, మల్లేశం, అయ్యాలం, బాల్ రెడ్డి, ఆంజనేయులు, ఈశ్వర్, కిష్టయ్య, నాగేందర్, రాంరెడ్డి, భూమయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## తాలం వేసిన ఇంట్లో చోరీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని 5వ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో గల బ్యాంక్ కాలనీలో తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం శ్రీనివాస్ తన కుటుంబంతో కలిసి హైదరాబాద్ వెళ్ళగా సోమవారం రాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి బెడ్రూంలోని బీరువాలో దాచి ఉంచిన పది తలల బంగారం, లక్ష రూపాయల నగదు అపహరించుకొని వెళ్ళారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఏస్ఐ గంగాధర్ ఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



అక్షర విజేత

# 90 శాతం ప్రాజెక్టు పనులు పూర్తయినవి రిజర్వాయర్ అవసరం లేదు

ఇప్పుడున్న ప్రాజెక్టుతో నాలుగు మండలాలకు
సమృద్ధిగా నీరు అందించవచ్చును
ముంపు ప్రాంత ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది
కేసులు పెట్టి గిరిజన రైతులను పోలీసులు
వేధించవద్దు
మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి
అక్షర విజేత నల్లబెల్లి
ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరిపి
ప్రాజెక్టు పైన ఎంఎల్ఏ అవగాహన పెంచుకోవాలి

అక్షర విజేత నల్లబెల్లి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరిపి ప్రాజెక్టు పైన ఎంఎల్ఏ అవగాహన పెంచుకోవాలిఅనుభవం సమాజానికి అన్నం పెట్టేలా ఉండాలి మాధవ రెడ్డి మంచి కాంట్రాక్టర్ గా అనుభవం సమాజానికి అన్నం పెట్టేలా ఉండాలి మాధవ రెడ్డి మంచి కాంట్రాక్టర్ గా అభివృద్ధిలో మీరు మంచి నైపుణ గల వారిని సమాజానికి తెలిసిందే మరి మీ వ్యక్తిగతమైనటువంటి స్వార్థం కోసం రంగయచెరువు ప్రాంత ముంపు గ్రామాలను ముంచే ప్రయత్నం చేయవద్దు, ఈ వ్యక్తిగత ఆదాయ వనరుల కోసం రంగయ్య చెరువు రిజర్వాయర్ కట్టాలని చెప్పి మొన్న ఉత్తంకుమార్ రెడ్డి పర్యటనలో మీరే స్వయంగా మాట్లాడినటువంటి వీడియోలు బయటకు రావడం జరిగింది. టిఆర్ఎస్ నల్లవెల్లి మండల పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూదానికి ఆ ప్రాంత గిరిజన ప్రజలు అమాయక రైతులు తీవ్రమైన ఆందోళన చెంది మళ్లీ పాత రోజులు వచ్చినాయి, గతం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు అక్కడ రిజర్వాయర్ కట్టి వేల ఎకరాల భూములను ముంచి అనేక గ్రామాలను ముంపుకు గురిచేసి, అనాధలను చేయాలనుకున్నా కుట్రలు రైతుల మీద తుపాకులను ఎక్కుపెట్టించినవ్ వయసులో పెద్దవారు రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచినవ్ నియోజకవర్గ ఇరిగేషన్ సర్క్యూట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఇరిగేషన్ శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో నర్సంపేట నియోజకవర్గనికి ఇరిగేషన్ సర్క్యూట్ ప్లాన్ చేయడం జరిగింది ఆనాడు ప్రెస్ మీట్ పెట్టి కూడా ఇద్దరూ నాయకులు ఉండే వారిప్పుడు నర్సంపేట శాసన సభ్యులుగా ఒకరు పరకాల శాసనసభ్యులు ఒకరు, అప్పుడే ఎమ్మెల్యేగా ఉండే మీరు అధికార పార్టీ మీరిద్దరూ కలిసి ఆనాడు రిజర్వాయర్ ను ఒక 60% మరొక 40% ప్యాకేజీ పంచుకున్న చరిత్ర మీదినర్సంపేట ప్రధాన ఇరిగేషన్ సర్క్యూట్ డిజైన్ చేసి ఏ నీళ్లు ఎటు పోవాలో చూపించము ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్నా నీకు అవగాహన లేదు కేసీఆర్ తో , కేటీఆర్ తో, హరీష్ రావు తో, నాకున్న సంబంధాలతో నా ప్రాంత ప్రజలకు ఉపయోగపడాలని ఇరిగేషన్ సర్క్యూట్ పై నర్సంపేట లో ప్రెస్ నోట్ రిలీజ్ చేసినాం . మీరిద్దరికీ బాగా అనుభవం ఉన్నది వయసులో పెద్దవారు కదా. మీ సలహాలు సూచనలు ఉంటే ఏమైనా చెప్పండి ఈ నియోజకవర్గానికి ఈ రకంగా నీళ్ల ప్లాన్ చేస్తున్నాం రంగయ్య చెరువు రీ డిజైన్ చేస్తున్నాం మీరు గతంలో ఉన్నప్పుడు రిజర్వాయర్ పేరు మీద ప్రజలను భయపెట్టిన్రు . అది ముందుకు పోలేదు దాన్ని రీ డిజైన్ చేస్తున్నాం

ఈ దేశంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇండోర్ పట్టణం దగ్గర ఈ దేశంలోనే మొట్టమొదటిసారి టెక్నాలజీతో స్టిన్నర్ విధానం దేశంలో అందుబాటులోకి వచ్చింది. దాన్ని స్టడీ చేయడానికి ప్రభుత్వం యొక్క ఇరిగేషన్ అధికారులతో అక్కడికి వెళ్తున్నాము దాన్ని స్టడీ చేస్తున్నాము . రంగయ్య చెరువు సంబంధించినటువంటి నీటి కేటాయింపులు ఏవైతే ఉన్నాయో ఆ నీళ్లను సద్వినియోగ పరుస్తాము, వాళ్ల ఆ దునుకునే రైతుల పాదాలు కడిగి పవిత్రమైన గోదావరి జలాలు తీసుకువచ్చి రెండు పంటలు పండిస్తాము డైరెక్టు కాలువల ద్వారానే రైతు చేనులకు నీళ్లు తీసుకొస్తామని ఆనాడు డిజైన్ విడుదల చేయడం జరిగింది.అప్పుడు మీరు ఎమ్మెల్యేగా ఉన్నారు నేను ఓడిపోయి ఉన్నాను. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి ముందు మళ్లీ రిజర్వాయర్ గురించి మాట్లాడ0 ఎందుకు డిజైనింగ్ అయిపోయింది గత నాలుగు సంవత్సరాలుగా రెండో పంటకు పాత రంగయ్య చెరువు నింపడం జరుగుతుంది , పాత ఆయకట్టుకు రెండు పంటలు పండుతున్నాయి , ఇవాళ రైట్ మెన్ కెనాల్ (కుడి కాలువ నల్లబెల్లి,దుగ్గొండి)15000 ఎకరాలు .లెఫ్ట్



మెయిన్ కెనాల్ కి (ఎడమ కాలువ నల్లబెల్లి,నర్సంపేట)10000 ఎకరాలు లింకు మెయిన్ కెనాల్ (నల్లబెల్లి,ములుగు ) కూడా 7500 ఎకరాలు, నీళ్లు ఇచ్చేటువంటి ప్రాజెక్టు చివరి దశకు వచ్చింది ఇవాళ మొత్తం పంప్ హౌస్ అయిపోయింది దాని సంబంధించిన పంపులు నుంచి నీళ్లు రావడం జరుగుతుంది. పాత ఆయకట్టు రైతులు లబ్ధి పొందుతున్నారు. కాలువలకు కూడా ప్రధాన కాలువలు రైట్ మెయిన్ కెనాల్ అంటే నల్లబెల్లికి , దుగ్గొండి మండలాలకు నీళ్లు వెళ్ళడనికి కాలువలు ఉన్నవిరుద్రగూడెం హైవే కు సంబంధించిన పనులు పెండింగ్లో ఉన్నాయికాల్వ తవ్వితే నర్సంపేట మండలం రాజుపేట, దబ్బిరిపేట చెరువు వరకు కాలువ నీరు పారాడం జరుగుతుంది .ఇప్పుడు ఎందుకు వచ్చింది ఇది రిజర్వాయర్ సమస్య ఎవరు అడిగినారు మిమ్మల్ని మీ స్థానిక కాంగ్రెస్ నాయకులైన కనీసం మిమ్మల్ని అడిగినారా

సామాన్య సామాన్య రైతులు మీ దృష్టికి తీసుకు వచ్చినారా. ఎవరైనా ఒక ప్రెస్ మీట్ పెట్టి రిజర్వాయర్ కావాలని మిమ్మల్ని అడిగినారా. ఎక్కడైనా ఈ నాలుగున్నర ఏళ్ల నుంచి ఆ చర్చ ఉన్నదా ఇప్పుడు ఎవరి స్వార్థం కోసం రిజర్వాయర్ గురించి వచ్చిన మాట అది నీ నోట్లో నుండి వచ్చింది తప్ప ఇతరుల నోటి నుండి వచ్చిందా నిన్న నీ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ పెడుతది రిజర్వాయర్ గురించి అలాంటి ఆలోచన లేదు దుష్ప్రచారం అంటారు..నిన్న మీరు మాట్లాడిన అహంకారం మాటలు ఎంత అహంకారమైన మాటలవి రైతుల భూములు పోతాయి అంటే వెంట్రుక మందం పోతాయి అంటావా గిరిజన తండాలు పోతాయి అంటే రోడ్డు మీద ఇల్లు అంటావా, పదవుల కోసం ఎవరైనా కండ్లు పైకి పోతాయా గిరిజన ఓట్ల తో కదా , రైతుల ఓట్లతో నే కదా మీరు గెలిచింది . ప్రజాపాలన అంటే ఏమిటి ప్రజలతోనే పాలన చేయాలి. ప్రజలు అనుకుంటున్నారా రిజర్వాయర్ కావాలని ఎక్కడైనా మీకేమైనా వినతిపత్రం అందించారా కలెక్టర్ కి ఇచ్చారా ఎవరైనా ప్రెస్ మీట్ పెట్టి అడిగినారా, ఎన్నికలు కూడా అయిపోయినాయి తీర్పు వచ్చింది మీరు గెలిస్తే ఈ రిజర్వాయర్ ను తెరమీదికి తీసుకొస్తాను అని చెప్పినావా . ఎవరు తీసుకొచ్చారు ఈ చర్చ దిష్టి బొమ్మలు కాలడానికి మరియు శవ యాత్ర జరగడానికి నీ అనుచిత వ్యాఖ్యలకు నిదర్శనం మరి ముఖ్య విషయం మీడియా ద్వారా పోలీసులకు హెచ్చరించినది ఏమనగా

చట్టాలు మీకెంతో తెలుసో మాకు కూడా అంతా తెలుసు

పోలీస్ స్టేషన్లో సామాన్య ప్రజలు పోతే మీరు ఏ పార్టీని అడుగుతున్నారు అవినీతి పెరిగింది. పోలీస్ అధికారులు కార్యకర్తలను హింస పెడుతున్నారు ,సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే కూడా కేసులు , వార్నింగులు, ఇవాళ రంగయ్య చెరువు ముంపు బాధితులకు సంబంధించినటువంటి రైతులకు ఆ గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుంది.. కేసులు పెడతావా దమ్ముంటే నామీద కేసు పెట్టండి రిజర్వాయర్ కడదామంటే వాల్ల ఇల్లు, పంట పొలాలు మునుగుతాయి , వాళు ఆందోళన చేస్తే కేసులు పెడతారా.???? అన్ని నిరసనలకు నేనే బాధ్యున్ని ప్రజల భూములను ముంచి అవసరం లేనటువంటి ఎమ్మెల్యే స్వార్థ రాజకీయ కాంట్రాక్టు కోసం తెర మీదికి తెచ్చే రిజర్వాయర్ వ్యతిరేకంగా జరిగే ప్రతి పోరాటానికి నేనే బాధ్యున్ని. నా మండల నాయకులే బాధ్యులు.. దమ్ముంటే మా మీద పెట్టండి కేసులు. నాకు సంబంధం లేని విషయంలో నా పేరు వాడి నా పేరు మీద ప్రెస్ మీట్ పెట్టి ఒక ఎమ్మెల్యేగా ఉంటూ నా మాటలు నమ్మితే రైతులకు చెప్పుదే బ్బలైతయు అనడంఇదేనా ప్రజా పాలన. రైతుల చెప్పులు గట్టిగా ఉంటాయి. జాగ్రత్తని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాను.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్ మండల క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు పాల్గొన్నారు,

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

బాధితులకు ఎమ్మెల్యే పద్మావతి భరోసా

అక్షరవిజేత కోదాడ. తాజాగా కురిసిన భారీ వర్షాలకు



కోదాడ మండలంలోని గణపవరం పరిధిలోని గండి బ్రిడ్జి కొట్టుకపోయింది. దీనితో సుమారు 200 ఎకరాలు పైగా రైతుల పంటపొలాలు దెబ్బతిన్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మావతి స్వయంగా భాధిత రైతుల పంటపొలాలను పరిశీలించారు. బ్రిడ్జి కొట్టుకపోయిన ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదకరంగా మారిన చెరువుకు మరమ్మత్తులు చేపట్టాలని డీఈకి ఫోన్లో ఆదేశాలు జారీచేశారు. బాధిత రైతులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించి ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు. సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఇర్లా సీతారాంరెడ్డి, సుమన్ రెడ్డి, నారపరెడ్డి, కె సత్యం, నాగప్రసాద్, బి సత్యం, చిన్న కోటయ్య, నాగిరెడ్డి, నజీజ్, రైతులు పాల్గొన్నారు.

## పనిలో అలసత్వం వహిస్తే సహించేది లేదు

రింగుబండ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గతంలో కురిసిన భారీ వర్షాలకు గుమ్మడవల్లి పెద్దవాగు ప్రాజెక్టు గండిపడి పూర్తిగా తగ్గిపోవడం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి మూడు కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించారు. వెనువెంటనే మళ్లీ భారీ తుఫాన్ రావడంతో పనులు మధ్యలోనే ఉండటం వలన రింగుబండ ప్రాంతం తెగిపోవడంజరిగింది. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆ ప్రాంతాన్ని ప్రాజెక్టును పరిశీలించి వాతావరణం అనుకూలించిన వెంటనే ఆలస్యం చేయకుండా రింగు బండను పూర్తి చేసి దిగువనున్న రైతులకు నీరందించాలని రాత్రి పగలు అనే తేడా లేకుండా రింగుబండ పనులు రెండు మూడు రోజుల్లో పూర్తి చేసి రైతులకు నిరంధించివారిని ఆదుకోవాలని. గుత్తేదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. నంద్రు రమేష్.పణి. నవీన్.స్థానిక కాంగ్రెస్ నాయకులు, పరిసర ప్రాంత గ్రామస్తులు, ఆయకట్టు రైతులు, తదితరులుపాల్గొన్నారు,

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎస్సై కరుణాకర్రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వర్గల్ ఎస్సై కరుణాకర్రెడ్డి అన్నారు.



మంగళవారం వినా యక నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ఉత్స వాలను నిర్వహించుకోవాల న్నారు. వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతిలేదన్నారు. గ్రామాల్లో ప్రజలు ఐక్యంగా ఉండి వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావ రణంలో నిర్వహించుకోవాలని, ఇందుకు అందరూ పూర్తి సహకరం అందిం చాలని పేర్కొన్నారు. నిమజ్జనం రోజున చెరువుల వద్ద ఉత్సవ కమిటీ నిర్వా హకులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

అక్షర విజేత

## ఆర్థిక సహాయం అందజేత

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్



మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన ఎల్లుల్ల రితిక్ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న యువకులు వారికి తోచిన సహాయం అందజేయడానికి ముందుకోచ్చారు. రెండు సంవత్సరాల వయసున్నప్పుడు నుండి షుగర్, లివర్ ఇన్ఫెక్షన్ వ్యాధితో మంచం బారిన పడటంతో తల్లిదండ్రులు ఎల్లుల్ల అనూష, సురేష్ మీడియా ద్వారా ముందుకు వచ్చి మా బిడ్డను కాపాడండని చెప్పడంతో పట్టణానికి చెందిన 2006-07 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులతో పాటు, భీంగల్ సెల్ పాయింట్ యూనియన్ ఆద్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న రితిక్ వైద్య ఖర్చుల కోసం తమవంతుగా 61,050 రూపాయల ఆర్థిక సహాయాన్ని తల్లిదండ్రులకు అందజేసారు. విద్యార్థులు సెల్ పాయింట్ యూనియన్ సభ్యుల మానవత్వాన్ని చాటుకున్నందుకు రితిక్ తల్లిదండ్రులు, గ్రామ ప్రజలతో పాటు పలువురు నాయకులు ఆర్థిక సహాయం అందించిన యువకులకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కాగజ్ నగర్ ఎఫ్ డిఓ గా సుశాంత్ సుఖ్ దేవ్

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కొమురంభీం ఆసిఫాబాద్



జిల్లా కాగజ్ నగర్ ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ గా ఐఎఫ్ఎస్ అధికారి సుశాంత్ సుఖ్ దేవ్ మంగళవారం తన బాధ్యతలను స్వీకరించారు. డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తో కలిసి డివిజన్ ఆఫీస్ కు చేరుకున్న ఆయనకు అటవీ శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అమీన్ పూర్ లో కూల్చివేతలు

**సంగారెడ్డి**సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లోని 462 సర్వే నంబర్ లోని 18 గుంటల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తనకు సంబంధించిన నిర్మాణాల కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేసాడు. జేసీబీలు రాకుండా లారీని అడ్డుపెట్టగా బలవంతంగా జేసీబీతో లారీ ని తొలగించారు. రెవెన్యూ అధికారులతో మున్సిపల్ చైర్మన్ వాగ్వాదానికి దిగాడు. - హైడ్రా కమిషనర్ ఆదేశాల మేరకే కూల్చివేతలని తహశీల్దార్ రాధా చెప్పారు. చివరకు పోలీసుల జోక్యంతో కూల్చివేతలు కొనసాగాయి.

# అధ్వానంగా మారిన రోడ్లు

**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ నుండి బజార్ కొత్తూరు వెళ్లే రోడ్డు మార్గం ఐలమ్మ విగ్రహం దగ్గర నుండి బజార్ కొత్తూరు వెళ్లే దారి చాల ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు మార్గంలోని ప్రభుత్వ ఆసుపత్రి, మండల ఆఫీస్, పోలీస్ స్టేషన్ కు వెళ్లే మెయిన్ రోడ్డును పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు. రోజుకు వేలాది ప్రజలు రాకపోకలు సాగించే మార్గం ఇలా తయారయిందని కాలనీవాసులు వాపోయారు. కొన్ని ఏండ్లగా ఉన్న ఏ ఒక్క అధికారి పట్టించుకున్న పాపాన పోలేరని ప్రజలు వాపోతున్నారు. అంతేకాదు నందిపేట్ రాజనగర్ దుబ్బలో కనీసం రోడ్లు, డ్రైనేజీలు కూడా లేకుండా చాలా వరకు ఉన్నాయని, ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం నడిచే రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే ఈ వాడల పరిస్థితి ఏంటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని రోజుకు ఎంతో మంది గాయాలపాలైతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తున్న విద్యుత్ సిబ్బంది

**అక్షర విజేత, మోర్తాడ్ :** భారీ వర్షాల నేపథ్యంలో మోర్తాడ్ మండలంలో విద్యుత్ సిబ్బంది గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మోర్తాడ్ కేంద్రంలో గల విద్యుత్ సిబ్బందితో పాటు, మండలంలోని ఆయా గ్రామాల విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రాణాలను సైతం పనంగా పెట్టి, వర్షాలకు ఎక్కడైతే చెట్లు విరిగాయో, వర్షాల వల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోతే అవిశ్రాంతిగా మోర్తాడ్ మండల విద్యుత్ సిబ్బంది, ప్రజలకు నిరంతరం విద్యుత్ వెలుగులు అందిస్తూ కృషి చేస్తున్నారు. విద్యుత్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని టి.జి.ఎస్.పి.డి.పి.ఎల్ అన్ని గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేసారు. విపత్కర పరిస్థితుల్లో ఎంతటి భారీ వర్షాలు కురిసిన విద్యుత్ సిబ్బంది తమ వారి కుటుంబాలకు దూరంగా ఉంటు ప్రజల భద్రతకు, ప్రజలకు




వెలుగులు అందించడమే లక్ష్యంగా పూర్తి స్థాయిలో అంకితభావంతో నిశ్శబ్దంగా సేవలందిస్తున్నారని కొనియాడారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సమస్యలు తలెత్తితే 1912 కు సమాచారం అందిచాలని కోరారు. భారీ వర్షాలలో విరిగిన చెట్లు, కొమ్మలు, మధ్య ప్రాణాలను ప్రాణంగా పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా, అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది ప్రతి కుటుంబానికి వెలుగులు విద్యుత్ వెలువలు అందించేందుకు విధి నిర్వహణకు అంకితమైన విద్యుత్ సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తించి అభినందనలు తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరింత విద్యుత్ సిబ్బందిలో మనోధైర్యంతో పాటు, సిబ్బందిని అధికారుల సేవలను గుర్తించడం పట్ల మరింత పట్టుదలతో పని చేస్తామని సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ లైన్మెన్ రామస్వామి, అత్తర్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

**అక్షర విజేత గజ్వేల్ :** జ్వరంతో ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లను ఆలస్యం చేయకుండా వెంటనే రాపిడ్ టెస్ట్ చేసి డెంగ్యూ పరీక్ష నిర్వహించి ట్రీట్మెంట్ అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గజ్వేల్ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఔట్ పేషెంట్ రిజిస్టర్, రక్త పరీక్షల ల్యాబ్, జర బాధితుల చికిత్స గది, మందులగది, డయాలసిస్, ఎస్ఎన్ సియు చిల్డ్రన్స్ వార్డులను తనికి చేసి రోగులకు అందుతున్న సేవలపై రోగులతో మాట్లాడి నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని త్వరలోనే వ్యాధులు నయమవుతాయని తెలిపారు. వానాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ఆస్పత్రిలోని వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఆసుపత్రికి వివిధ జ్వరాలతో వచ్చిన వారికి ఆలస్యం చేయకుండా ర్యాపిడ్ టెస్టులు నిర్వహించి డెంగ్యూ నిర్ధారణకు ఎలిసా టెస్ట్ పంపించి వైద్య సేవలు అందించాలని అన్నారు. మెడిసిన్ స్టోర్ లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఏదైనా మెడిసిన్ పూర్తిగా అయిపోక ముందే స్టాక్ తెప్పించుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్స్పైరీ అయిన మందులను ఉపయోగించరాదని ఉన్నారు. నాలుగు సైకిల్స్ లలో అందిస్తున్న



డయాలసిస్ సేవలు ఆస్పత్రి పరిధిలో నమోదైన 80 మంది డయాలసిస్ పేషెంట్లకు ప్రతిరోజు 5 సైకిల్స్ చొప్పున 40 మందికి డయాలసిస్ నిర్వహించాలని, ఎస్ ఎన్ సి ఎల్ చిన్నపిల్లల వార్డులో అప్రమత్తంగా ఉండి నవజాత శిశువులకు ఇంక్యుబేటర్ సేవలు అందించాలని, ఆసుపత్రిలో సానిటేషన్ కార్యక్రమాలు రెగ్యులర్ గా నిర్వహించి ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ సాయి కిరణ్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట గజ్వేల్ ఆర్డీవో బలిసిలాల్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, తాసిల్దార్, ఎంపీడీవో ఉన్నారు.

# ఆర్టిఐ జాతీయ కార్యవర్గ నాయకులకు అవార్డులు రావడం పై హర్షం

**అక్షర విజేత దుగ్గొండి**సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు డాక్టర్ అదే విధంగా జాతీయ ఉపాధ్యక్షురాలు సుర స్రవంతికి అంబేద్కర్ ఎక్సలెంట్ అవార్డులు అందుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలలో వారు చేసిన సేవలను గుర్తించిన స్ప్రింగ్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషించి గౌరవప్రదంగా వారికి అవార్డులు హైదరాబాదులో అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. అవార్డులు అందుకున్న చంటి ముదిరాజ్ మరియు సూర స్రవంతి లకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్



జిల్లా యూత్ కన్వీనర్ సాదబోయిన రాజు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జాటోత్ యాకూబ్ జిల్లాల నియోజకవర్గాల ఇన్చార్జి కూస సుదర్శన్ నర్సంపేట మండల అధ్యక్షుడు కట్ల మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నూనె అశోక్ చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి చెలుకల పెళ్లి రాజు దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ ప్రధాన కార్యదర్శి దార కుమారస్వామి నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ నాయక్ ప్రధాన కార్యదర్శి భానోత్ రాము నల్లబెల్లి మండల అధ్యక్షుడు సుదర్శన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# మొగిలి చెరువు కట్టను పరిశీలించిన మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ మండల కేంద్రంలో అయ్యప్ప నగర్ మొగిలి చెరువును మంగళవారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాలనివాసులతో మాట్లాడారు. చెరువు కట్ట ఎత్తును పెంచి పటిష్ట పరుస్తామని ఆయన తెలిపారు. ఇదివరకే కబ్జాకు గురైనా ప్రాంతాన్ని రెవెన్యూ అధికారులు కబ్జాలను త్వరలోనే తొలగించి సరిహద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. పటిష్ఠమైన చర్యలు తీసుకొని మొగిలి చెరువు పనులను పునరుద్ధరణ చేస్తామని అన్నారు. మొగిలి చెరువు వల్ల తమ ప్రాంతాలు జలమయం గురవుతున్నాయని అన్నారు. స్థానిక ఇరిగేషన్, తహసిల్దార్ ను సైతం పిలిపించుకొని సమస్య పరిష్కారంకు గల పూర్తిస్థాయి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక తాసిల్దార్ తో పాటు, సంబంధిత అన్ని శాఖల అధికారులు కలిసి సర్వే చేసి, కాలువ నిర్మాణం కోసం నివేదిక అందించాలని తాసిల్దార్ తో పాటు, ఇరిగేషన్ వివిధ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జేజే నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటరమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరాడి రాజు, మహిళా అధ్యక్షురాలు కల్పన, గంగామణి, వెంకమ్మ, యువజన కాంగ్రెస్ నాయకులు వాక మహేష్, సురేష్, లింబాద్రి, మహేష్, లింబాద్రి, శ్రీను, కలీం, మీరాజ్, రత్నం, జుబేదార్, నవీదు, జిశాన్, రాజేశ్వర్, గంగాధర్, సేవాలాల్, విక్రం, రంజిత్ సాదుల్లా, ఏసిపి బసవ రెడ్డి, భీంగల్ సిఐ నవీన్, ఎస్సై మహేష్ కుమార్, వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తమ్మర,కోదాడ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదాన కార్యక్రమం



**అక్షరవిజేత కోదాడ.** కూచిపూడి గ్రామంలో మంగళవారం తమ్మర కోదాడ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శనివారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామ చెరువు తెగి ఒక్కసారిగా వరదంతా అంతర్ గంగా వాగులోకి రావడంతో అంతర్ గంగా వాగు పొంగి కూచిపూడి గ్రామమును నీరు చుట్టుముట్టడంతో గ్రామ ప్రజలు నీటి మధ్యలో ఆగిపోయినారు. ఈ నీరు అనుకోకుండా ఒక్కసారిగా వాళ్ళ ఇండ్లలోకి రావడం వలన నిత్యవసరలకు సంబంధించిన వన్నీ పూర్తిగా నీట మునిగిపోవడంతో వాళ్లు తినడానికి తిండి,తాగడానికి నీరు లేక నానా ఇబ్బందులు పడుతుంటే తమ్మర,కోదాడకు చెందిన ఫ్రెండ్స్ కూచిపూడి గ్రామం వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నీట మునగడంతో అన్ని రకాలుగా ఎంతో ఇబ్బంది పడుతుంటే మాకెంతో బాధాకరంగా ఉందని వారు అన్నారు. వారికి ఒక పూట అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మర,కోదాడ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

## పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్



**అక్షరవిజేత,పాపన్నపేట** వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకొనేల నిర్వాహకులు కృషిచేయాలని పాపన్నపేట యస్ఐ శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని మంజీరాగార్డెన్ లో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు,యువజన సంఘాలతో పీస్ కమిటీ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రజలకు శాంతి సామరస్యాన్ని అందించే విదంగా, భక్తి మార్గం ప్రతిబింబించే విదంగా ఉండాలని,ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించి వినాయక మంటపాల ఏర్పాటుకు ఆన్ లైన్ లో నమోదు చేసుకొని అనుమతులు పొందాలన్నారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే గణేష్ మంటపాల కు పోలీసుల అనుమతులు పొందాలని, మంటపాల నిర్వాహకులు విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. వినాయక చవితి పండుగ రోజున ప్రతిష్ఠించిన వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు ఎన్ని రోజులు నిర్వహిస్తున్నారో, పోలీసుల అనుమతుల లో పొందుపరచడం తో పాటు సరైన సమయంలో నే నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. డిజెలకు అనుమతులు లేవని, నిమజ్జన సమయంలో విద్యుత్తు, సౌండ్ తదితర వివరాలు అనుమతుల లో పొందాలని సూచించారు. ప్రతి మంటపం వద్ద నిర్వాహకులు నిర్వహించే పూజా,సంస్కృతి క,భజన కార్యక్రమాలు గాని భక్తి రసమయి వినోద కార్యక్రమాలు రాత్రి10 గంటల లోపున ముగించాలన్నారు. మంటపాల వద్ద రాత్రి సమయంలో విధిగా నిర్వాహకులు కాపలా ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీలనాయకులు,అన్ని మతాల పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల యువజన సంఘాల సభ్యులు, వినాయక ఉత్సవ మండపాల కమిటీ నిర్వాహకులు, ఏఎస్ఐ సంగన్న, పోలీస్ సిబ్బంది బస్వరాజ్,దుర్గాప్రసాద్, నాను సింగ్,ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు

# మండపాలకు ముందస్తుగా పర్మిషన్ తీసుకోవాలి

## చొప్పదండి ఎస్సై జి అనూష



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి మండలం గణేశ్ ఉత్సవాల నిర్వాహకులు ముందస్తుగా స్థానిక పోలీస్ స్టేషన్లో పర్మిషన్ తీసుకోవాలన్నారు జి. అనూష ఎస్సై ఓ ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల ఏర్పాటుకు విధిగా పోలీస్ స్టేషన్ నుంచి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది అని తెలిపారు వినాయక మండప ఏర్పాట్లకు ముందే పర్మిషన్ తీసుకొని మండ నిర్వహణకు శాఖాపరమైన నిబంధనలు పాటించాలని నిర్వాహకులకు ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలన్నారు.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నం పాపిరెడ్డి



**అక్షరవిజేత కోదాడ.** కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురం, ఎర్రవరం గ్రామాలలో గత రెండు రోజులుగా కురిసినటువంటి వర్షాలకు దెబ్బతిన్న పొలాలను కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్యం పాపిరెడ్డి పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి నష్టపోయిన పొలాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అదేవిధంగా కృషి చేయాలని కోరారు. గత సంవత్సరం వర్షాలు లేక సాగర్ కెనాల్ గాక కాపు వేయలేకపోయిన రైతులు ఈ సంవత్సరం సాగర్ రావటంతో వరి నాట్లేసుకొని ఎంతో ఆనందంగా ఉందా సమయంలో అతి తుఫాను వలన రైతులకు కోతరావడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ను మంగళవారం రామగుండం ఎన్టిపీసీ అతిథి గృహంలో సిర్పూర్ ఎమ్మెల్యేడా.పాల్వాయి హరీశ్ బాబు, మంచిర్యాల జిల్లా బీజేపి అధ్యక్షుడు రఘునాథ్ మర్యాదపూర్వకంగాకలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. అనంతరం పలు విషయాలపైచర్చించారు.

# మెరిట్ విద్యార్థినీలకు నగదు ప్రోత్సాహం అందజేత



**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గంలోగల ముప్కాల్ కస్తూరిబా గాంధీ పాఠశాల పదవ తరగతి విద్యార్థినీలకు మంగళవారం జిల్లా సెక్రెటరీ న్యాయ సేవ అధికారిణి పద్మావతి నగదు ప్రోత్సాహం అందజేశారు. గతంలో పాఠశాలలో క్యాంపు నిర్వహించిన సమయంలో పదవ తరగతి ఫలితాల్లో మంచి గ్రేడ్ సాధించిన మెరిట్ విద్యార్థినీలకు నగదు ప్రోత్సాహాన్ని ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు ముగ్గురు విద్యార్థినీలకు వెయ్యి చొప్పున ఆర్మూర్ కోర్టు ఆవరణలో అందజేశారు. చదువులో రాణించినప్పుడే గుర్తింపు లభిస్తుందని విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకు తగిన విధంగా ముందుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, ఎడియం కోర్టు సూపరిండెంట్ రమేష్, బిఐ ప్రవీణ్ పాల్గొన్నారు

## 20 ఏళ్లుగా మట్టి ప్రతిమలు పంపిణి చేస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం

పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత: రామకోటి రామరాజు




అక్షర విజేత గజ్వేల్ మట్టి గణపతులను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిది అని మంగళవారం నాడు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటిరామరాజుపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మట్టి గణపతులను స్వయంగా తయారుచేసి భక్తులకు ఉచితంగా వినాయక చవితి రోజు అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా పర్యావరణాన్ని గురించి వివరించి, ప్రతి ఒక్కరికి మట్టి గణపతులను అందజేస్తున్నామన్నారు. ప్లాస్టరప్ ప్యారిస్ తో తయారైన విగ్రహాల వల్ల రసాయనాలు వెలుబడి పర్యావరణాన్ని కీడు చేస్తాయని. చెరువులో వేయడం వల్ల చేపలు, ఇతర జీవరాసులకు ముప్పు కలుగుతుందన్నారు. అందుకే మట్టి గణపతులే శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు పాల్గొన్నారు.

## విపక్షాల రాద్ధాంతం సరికాదు: కె.ఎల్.ఆర్

అక్షర విజేత మహేశ్వరం నాలుగు రోజులుగా కుండ పోత వర్షాలతో రాష్ట్రం అతలాకుతలం అవుతుంటే విపక్షాల



ప్రభుత్వంపై విమర్శలు చేయటం సరికాదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఉమ్మడి ఖమ్మం సహా రాష్ట్ర ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ప్రాణనష్టం తగ్గిందన్నారు కెఎల్ఆర్.క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా 10 ఏళ్లు పాలన చేసిన మాజీమంత్రులు, బీఆర్ఎస్ నేతలు పిట్ట కూతలు కూయటం ఏంటని ప్రశ్నించారు లక్ష్మారెడ్డి.విపత్తును కేంద్రం దృష్టికి తీసుకెళ్లి అత్యవసర నిధులు తెలంగాణకు కేటాయించేలా బీజేపీ , బిఆర్ఎస్ కృషి చేయాలని కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి, కోరారు.నాలుగు రోజులుగా అధికారులు యుద్ధప్రాతిపదికన వర్షానికి వెరవకుండా పనులు చేస్తున్నారని కెఎల్ఆర్, తెలిపారు.విమర్శలు మానుకొని మానవతా దృక్పథంతో విపక్షాల నాయకులు, కార్యకర్తలు సైతం వరద బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని కేఎల్ఆర్,హితవు పలికారు. బాధితులను ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహా ప్రభుత్వం అత్యవసర నిధులు మంజూరు చేసిందన్నారు .త్వరలోనే అధికార యంత్రాంగం నష్టం అంచనా వేసి బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు.

## నడిగూడెంలో హరిష్ రావు పర్యటన

సూర్యాపేటసూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో.. వరద బాధిత ప్రాంతాలను పరిశీలించడానికి..మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి,ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కెపి వివేకానందలు మంగళవారం ఉదయం సూర్యాపేట కు చేరుకున్నారు. క్యాంప్ కార్యాలయంలో టిఫిన్ చేసి.. నేరుగా నడిగూడెం మండలం, కాగిత రామచంద్రపురం లో సాగర్ ఎడమ కాలువ తెగిన ప్రాంతానికి బయలుదేరారు

## ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

-కలెక్టర్, సీపీలతో కలిసి ప్రాజెక్టు సందర్శన

-వర్ష ప్రభావిత ప్రాంతాల స్థితిగతులపై అధికారులతో సమీక్ష



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా పెద్ద ఎత్తున మిగులు జలాలను దిగువ గోదావరిలోకి విడుదల చేస్తున్న దృష్ట్యా, పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎవరు కూడా గోదావరి నది పరిసరాల్లోకి వెళ్లవద్దని, అవాఛనీయ ఘటనలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. డ్యామ్ సైట్ పైకి చేరుకుని, ఎగువ ప్రాంతాల నుండి రిజర్వాయర్లోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని, 41 ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న మిగులు జలాలను పరిశీలించారు. ఎస్సారెస్పీలోకి మంగళవారం మధ్యాహ్నం సమయానికి 2.50 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80.00 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1088.0 అడుగులు, 70.140 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉంచుతూ, సుమారు 2.60 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను దిగువకు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇందులో వరద కాలువ ద్వారా 15 వేల క్యూసెక్కులు నీరు వదులుతున్నామని, మిగతా వరద నీరు ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి విడుదల అవుతోందని తెలిపారు. అయితే, నీటి ప్రవాహాలను అనుక్షణం పర్యవేక్షిస్తూ, ఎక్కడ కూడా ఎవరికీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా సరైన ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రాజెక్టు అధికారులకు సూచించారు. నీటి విడుదల విషయంలో నిర్లక్ష్యానికి తావిచ్చి అనవసర తప్పిదాలకు పాల్పడితే పరీవాహక ప్రాంతాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని అన్నారు. అంతకుముందు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్, సీపీలతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వర్ష ప్రభావిత ప్రాంతాలలో నెలకొని ఉన్న పరిస్థితుల గురించి ఆయా శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పంటలకు సాగు నీటి విషయమై రైతుల్లో ఒకింత ఆందోళన నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో గడిచిన మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు అన్ని జలాశయాలు, చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నీటి నిల్వలను సంతరించుకున్నాయని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలతో పాటు, వచ్చే రబీ సీజన్ కూడా పంటలకు సమృద్ధిగా సాగు నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఎస్సారెస్పీ కి చెందిన జల విద్యుత్ కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా 27 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు. అయితే ఏకధాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడ కూడా చెరువులు, వాగులకు గండ్లు పడకుండా, ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయితే ప్రజలు జలాశయాలు, చెరువుల వద్దకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఎగువన మహారాష్ట్రలోని ప్రాజెక్టుల నుండి మిగులు జలాలను విడుదల చేసినందున ఎస్సారెస్పీకి వరద ప్రవాహం మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సుమారు 4 లక్షల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో వచ్చి చేరుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఏకధాటిగా కురిసిన వర్షాల వల్ల మరో మూడు రోజుల పాటు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద ప్రవాహం కొనసాగనుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని దిగువ పరీవాహక ప్రాంతాలైన మెండోరా, మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్పల్లి తదితర మండలాల పరిధిలోని గోదావరి తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు, ఈత కోసం వెళ్లవద్దని సూచించారు. ఈ మేరకు పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే నిఘాను కూడా ఏర్పాటు చేయించామని అన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో రహదారులపై నుండి నీరు ప్రవహిస్తున్న చోట వాహనాల రాకపోకలను నిలిపివేయించామని, ఇతర మార్గాల గుండా ట్రాఫిక్ డైవర్ట్ చేయించామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వి.లావణ్య, మాజీ ఎమ్మెల్సీ అర్కల నర్సారెడ్డి, గడుగు గంగాధర్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## బిఆర్ఎస్ మాజీ మంత్రుల కార్లపై రాళ్ళదాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



అక్షర విజేత నర్సంపేట ఖమ్మంలో వరద భాదితులను పరామర్శించి సహాయం చేయటానికి వెళ్ళిన వారి పై దాడి హేయమైన చర్యరేవంత్ రెడ్డి ఖమ్మంలో ఉన్న సమయంలోనే ఈ దాడి జరిగిందనినర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి దారిని ఖండించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది.ఎన్నో త్యాగాలు,పోరాట స్ఫూర్తి గల సైనికులున్న పార్టీ బీఆర్ఎస్.. మాకు ఈ దాడులు కొత్తకాదు..బీఆర్ఎస్ దాడులు చేయాలనుకుంటే ముఖ్యమంత్రి ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్లేవారా..? బీఆర్ఎస్ ఇలాగే దాడులకు పాల్పడితే తెలంగాణలో అదికార పార్టీ శాసనసభ్యులు,ఎంపీలు తమ నియోజకవర్గాల్లో తిరగగలరా పరిపాలన చేతకాక.సహాయం చేసే వీళ్ళపై దాడులు పూర్తి ఆక్షేపనీయం- అదికారంలో ఉన్న కాంగ్రేస్ పార్టీ ప్రతిపక్షంపై రాళ్ళదాడులకు పాల్పడితే ప్రతిపక్షంలో ప్రజలపక్షాన నిలబడే మేమే వేటితో దాడులు చేయాలి- దాడుల సంస్కృతి బీఆర్ఎస్ ది కాదు.తెలంగాణ అభివృద్ధి కావాలనే మా ఏకైక లక్ష్యం ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ దాడులు ఇలాగే కొనసాగితే బి ఆర్ ఎస్ పార్టీకి కూడా పోరాటాలు కొత్త ఏమీ కాదని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని అన్నారు

## కాలువ మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తా.

అక్షరవిజేత కోదాడ స్థానిక శ్రీమన్నారాయణ కాలనీ 21వ వార్డు బీసీ హాస్టల్ పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి సుమారు 150 ఇండ్లు నీట మునిగాయని విలువైన వాహనాలు ఇండ్ల సామాన్లు దెబ్బతిన్నాయని వార్డు ప్రజలు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కి వివరించారు .లోతట్టు ప్రాంతం అగుటవలన నడుము లోతు వరద నీటితో వార్డు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆక్రమణకు గురైన పంట కాలువను సర్వే చేయించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ వార్డు ప్రజలు వివరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాల్వ మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి , వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ నంబూరి సూర్యం ,వార్డు కౌన్సిలర్ కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ , శ్రీమన్నారాయణ కాలనీ వార్డ్ ఇంచార్జ్ చామర్తి బ్రహ్మం, తెప్పని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ మునీర్, ఆకవరపు రమేష్ ,తోగరు రమేష్, కొల్లు లక్ష్మీనారాయణ, కోటిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, రమాదేవి, నాగమణి రమేష్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కుంటలు చెరువులను సందర్శించిన గజ్వేల్ సిఐ సైదా

**అక్షర విజేత గజ్వేల్ :** గత నాలుగు ఐదు రోజుల నుండి రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా గజ్వేల్



పోలీస్ స్టేషన్ పరిధిలోని జాలిగామ, కోమటి బండ, రిమ్మనుగూడ, కొనపుర్ చేరువు పలు గ్రామాల చెరువులు పొంగి పొర్లుతున్నదున గ్రామాల మధ్య గల ప్రధాన రహదారి , కుంటలు చెరువులు వాగులు తెగి పోవడం వల్ల ప్రమాదం జరగకుండా ముందుగా తెలుసుకున్న గజ్వేల్ సిఐ సైదా వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించి చుట్టుపక్కల ఇరు గ్రామాల వారు ఎవరు కూడా కుంటలు చెరువులను నిండడం వలన ఎవరు అటువైపు వెళ్లాలని ప్రయత్నం చేయవద్దని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు తెలియ జేశారు. వారి తో గ్రామ ప్రజలు రెవెన్యూ ఆఫీసర్ పాల్గొన్నారు.

## చేపలు వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ పోలీస్ స్టేషన్ ముందుగల మొండి వాగు ప్రాజెక్ట్ వంతెన పక్కనే గల స్మశాన వాటిక సమీపంలో మొండి వాగు ప్రాజెక్టులోకి కామారెడ్డి నుండి బ్రతుకు దేరువు కోసం వచ్చిన ఇద్దరు వ్యక్తులు మొండి వాగు ప్రాజెక్టులో చేపలు పట్టడానికి వెళ్లారు. చేపలు పట్టడానికి వెళ్లిన ఇద్దరు వ్యక్తుల్లో సురేష్ అనే వ్యక్తి కాలు జారి మొండి వాగు లో పడి ప్రహానికి కొట్టుకుపోయాడు. మరో వ్యక్తి రోడ్డుపై ఉండడం వల్ల ప్రమాదం జరగకపోవడంతో సురక్షితంగా ఉన్నారు. చేపలు పట్టడానికి వెళ్లి కాలుజారి మొండి వాగులో కాలు జారి పడిపోయిన సురేష్ గాలిస్తున్నట్లు ఎస్సై భూపల్లి విక్రం తెలిపారు.

## శాంతి కమిటీ సమావేశం



**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని సీపీ కల్మేశ్వర్ ఆదేశాలతో నిజామాబాద్ 6వ టౌన్ పోలీస్ స్టేషన్ లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించినట్లు నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో 6వ టౌన్ ఎస్ఐ వెంకట్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాగులో చిక్కుకున్న చెంచులను కాపాడిన అధికారులు

**నాగర్ కర్నూలు** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మన్నె వారిపల్లి లో గత నాలుగు రోజులుగా నల్లమల లో కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృ తంగా ప్రవహిస్తున్న డిండి వాగులో చిక్కుకున్న 11 మంది చెంచుల ను అధికారులు సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. మంగళవార ఉదయం బోటు సాయంతో సురక్షితంగా బయటకు తరలించారు. బాధితులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి సోమవారం సాయంత్రం నుంచి అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ ఎమ్మెల్యే వంశీకృష్ణ వాగు వద్దనే ఉన్నారు

## రాష్ట్రంలో విద్యారంగ స్థితి దయనీయంగా మారింది

**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండిశాఖ**




**అక్షర విజేత,చొప్పదండి:** పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చొప్పదండి నగర కార్యదర్శి భీమనతిని వరుణ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బతుకులు మారడం లేదు నియంత పోకడలు పోవడం లేదు గత పాలకులు విద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. పేద మధ్య తరగతుల సంజీవని లాగా ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లు పొడుచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు గత మూడు సంవత్సరాలుగా 7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు పెండింగ్ లో ఉన్న ఈ ప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు తీవ్రంగా పరగనిస్తున్నాయి. రాష్ట్రంలో స్కాలర్షిప్ ద్వారా పదిహేను లక్షల పైగా విద్యార్థులు ఆధారపడి చదువుతున్నారు. ఈ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఇవ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడుతుంది. పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు డిమాండ్ లో భాగంగా పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు మేంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వ విద్యా సంస్థలలో మురుగైన వస్తువులు కల్పిస్తూ విద్య రంగాన్ని బలపృతం చేయాలి. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థల వ్యాపారాన్ని అరకట్టాలి. విద్య శాఖ మంత్రిని నియమించాలి. డైట్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ ని మరియు లెక్చరర్ భర్తీ చేయాలి. గురుకుల సంక్షేమ హాస్టల్లో పక్క భవనాలు నిర్మించాలి అని అలాగే రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర స్థితి డిమాండ్స్. రైతు పండించిన పంటను కనీస గిట్టుబాటు ధర కల్పించాలి. మహిళలపై జరుగుతున్న దాడులను, దుండగులను కఠినంగా శిక్షించాలి. రాష్ట్రంలో అవినీతి భూ కబ్జాదారులు సిబిఐ విచారణ జరిపించాలి. అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి భీమనాథిని వరుణ్ కుమార్ కార్యకర్తలు టౌన్ వైస్ ప్రెసిడెంట్ బినవేని అజయ్ టౌన్ ఎస్ ఎఫ్ డి ఇంచార్జ్ మునిగంటి వెంకటేష్ పాల్గొన్నారు.

## జరిగిన నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

**ఇది ప్రకృతి విలయం కాదు... ప్రభుత్వం సృష్టించిన విలయం.**

**సీఎం రేవంత్ కు పెళ్లికి, చావు కు తేడా తెలియడం లేదు.**

**ఖమ్మం మంత్రులే నల్లగొండ రైతులను ముంచారు.**

**పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి.**

**మాజీ మంత్రి జగదీష్ రెడ్డి.**



**అక్షర విజేత, నల్లగొండ బ్యూరో :** సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామచంద్రపురం గ్రామంలో భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువకు గండి పడి కొట్టుకు పంట పొలాలు కొట్టుకు పోయిన నేపథ్యంలో జరిగిన నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే లు గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్ లు సాగర్ ఎడమ కాలువకు గండి పడిన ప్రదేశాన్ని సందర్శించి, పంట నష్ట పోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి
మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కు నీళ్లు తీసుకు పోయేందుకు ఖమ్మం మంత్రుల ప్రోద్బలంతో ఏప్రిల్ నెలలో ఎక్కడికక్కడ గేట్లకు సీల్ వేసి, ఈ ప్రభుత్వం లాక్ చేసిందని ఆరోపించారు. తిరిగి ఆ లాక్ లను ప్రభుత్వం తీయలేదన్నారు. ఆ పాపం వల్లనే ఇవ్వాళ రామచంద్ర పురం వద్ద ఎడమ కాల్వకు గండి పండి, వేల ఎకరాల్లో పంట మట్టి కొట్టుకుపోయి రైతులకు తీరని నష్టాన్ని, దుఃఖాన్ని మిగిల్చిందని ఆయన ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ ఈ చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ పాపమే అని దుయ్యబట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రం అతలాకుతలం అయ్యిందన్నారు.
సీఎం రేవంత్ అవగాహన లేని అనాలోచిత నిర్ణయాల కారణంగానే ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ కు పెండ్లి కి, చావుకి తేడా తెలియడం లేదని ఎద్దేవా చేశారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉంటే సీఎం రేవంత్ ఫోటోలకు నవ్వుతూ ఫోజులివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఖమ్మంలో ప్రజలు చనిపోవడానికి ఆ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులే కారణమని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రజలు వరదల్లో చిక్కుకుని సహాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నా కూడా కనీసం ఒక్క హెలికాప్టర్ ఏర్పాటు చేయలేని అసమర్థ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. ప్రజలను గాలికి వదిలేసి కాంగ్రెస్ మంత్రులు జల్సాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ వందల ఎకరాల్లో పంట పూర్తిగా మట్టి కొట్టుకుపోయి, ఇసుక రాళ్లు మేటలు వేసిందన్నారు. కాగా బీఆర్ఎస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఉండి అందరికి సాయం అందించారని తెలిపారు. ఇంత కంటే పెద్ద వరదలు వచ్చినప్పుడు అనాడు కేసీఆర్ పటిష్టమైన చర్యలు తీసుకున్నారని, ఎక్కడ కూడా ప్రాణనష్టం జరగనివ్వలేదని ఆయన గుర్తుకు చేశారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం విఫలం అయ్యిందని అన్నారు. అయితే ఇది ప్రకృతి విలయం కాదని అంటూనే ముమ్మాటికీ ఇది ప్రభుత్వం సృష్టించిన విలియం అన్నారు.
రామచంద్రా పురం లో పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయిన పంట పొలాలకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## బోధన్ ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలో గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును, భీంగల్ మండల కేంద్రంలో గల అయ్యర్ నగర్ మొగిలి చెరువును పరిశీలించడానికి వచ్చిన నేపథ్యంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి జిల్లా నాయకులు ముందుగా మండల కేంద్రమైన మోర్తాడ్ జాతీయ రహదారి పక్కనే గల బాల్కొండ



నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నివాసం ఉంటున్న ప్రజా నిలయ భవనంలోకి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, జిల్లా నాయకులు, గడుగు గంగాధర్, కొద్దిసేపు సేద తీరారు. దీంతో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డితోపాటు, జిల్లా నాయకులకు, జిల్లా నాయకులైన గడువు గంగాధర్ కు ఆత్మీయంగా ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిధులకు పండ్లు ఫలహారాలు అందజేశారు. మోర్తాడ్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తోపాటు, జిల్లా నాయకులకు, సీనియర్ జిల్లా నాయకులు గడుగుగంగాధర్ కు ఆహ్వానించి స్వాగతం పలకడం లేకుండా మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు పరిచయం చేసుకొని అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# గణేష్ మండపాల నిర్వహకులు తమ వివరాలను పోలీసులకు అందజేయాలి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గణేష్ మండపాల నిర్వహకులు తమ వివరాలను పోలీసులకు అందజేయాలని నగర సిఐ నరహరి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టౌన్ సర్కిల్ కార్యాలయంలో శాంతి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వహకులు తమ వివరాలను తప్పనిసరిగా పోలీసులకు తెలుపాలని, గణేష్ విగ్రహాలు తీసుకొచ్చే సమయంలో ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. డిజె లకు అనుమతి లేదని, స్పీకర్ తో కూడిన మైక్ అనుమతి కోసం తమ పరిధిలో గల 2, 3, 4వ పట్టణ పోలీస్ స్టేషన్ లలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర మతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయరాదని, మండపాలలో మద్యం సేవించడం, పేకాట ఆడడం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణ ప్రజలకు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, మండపాల నిర్వహకులకు పలు సూచనలు చేసారు. గణేష్ మండపాల నిర్వహకులు తమ వివరాలను తప్పనిసరిగా పోలీసులకు తెలియపరచాలని, ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వెబ్సైట్ ద్వారా లాగిన్ అయి మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ అయ్యాక పోలీస్ స్టేషన్ నుండి వచ్చే అనుమతి తో పాటు , వారు జారీ చేసిన సూచనల పట్టికనీ మండపం వద్ద అందరికీ కనపడే విధంగా ఉంచాలని తెలియజేశారు. గణేష్ మండపాలలో షార్ట్ సర్క్యూట్ జరుగకుండా నాణ్యతగల కరెంటు వైరును ఉపయోగించాలన్నారు. మంటలు ఆర్పే సిలిండర్లను, ఇసుక బకెట్స్, నీళ్ల బకెట్స్ లను మండపానికి సమీపంలో తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన



ఫ్లెక్సీలను మండపం వద్ద తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు. నిమ్మజ్జనం కోసం ప్రతి గణేష్ ప్రతిమ వెంట 5 గురిని నిమజ్జన బాధ్యత కోసం వారికి ప్రత్యేక టీషర్ట్స్ దరించాలన్నారు. వృద్ధులు, చదువుకునే విద్యార్ధులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్ద కాలుష్యంతో కేవలం రెండు స్పీకర్లను ఒక మైక్ మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల్లో ఎట్టి పరిస్థితులోను డిజే ను ఏర్పాటు చేయరాదని, గణేష్ ప్రతిమలు కూర్చుండ బెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలన్నారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని, గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమన్నారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని తెలిపారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. శాంతి, సామరస్యానికి మనం పాటుపడాలని, సోదరభావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుందన్నారు.

# ఇంకా జలదిగ్బంధంలోనే ఏడుపాయల

**ఏడుపాయల ఆలయం చుట్టూ చేరిన మంజీర వరద**

**ఘనపురం ప్రాజెక్టుపై ఉధృతంగా ప్రవహిస్తు పరవళ్లు తొక్కుతున్న మంజీర**

**అక్షరవిజేత,పాపన్నపేట** భారీ వర్షాలతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం చుట్టూ మంజీరా వరద చేరి ఉదృత స్థాయిలో ప్రవహిస్తుంది. దీంతో వన దుర్గాదేవి ఆలయం ఇంకా జలదిగ్బంధంలో ఉంది. ఆలయ రాజగోపురం మీదుగా, ప్రధాన ఆలయంలోకి మంజీరా చేరి నీరు ప్రవహిస్తోంది. ఉదృతంగా నీరు వస్తుండడంతో మంజీర పరవళ్లు తొక్కుతుంది. ఘణపురం వనదుర్గా ప్రాజెక్టు పై నుండి మంజీర పరవళ్లు తొక్కుతూ ఉదృతంగా ప్రవహిస్తుంది. మంగళవారం సింగూర్ డ్యాం మంజీరా బ్యారేజ్ నుండి గేట్లు ఎత్తి నీరు విడుదల చేశారు. దీంతో ఏ క్షణానైనా భారీగా వరద వచ్చే అవకాశం ఉంది. మంగళవారం సాయంత్రం మంజీర ప్రవాహం ఉధృతి పెరిగింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వనదుర్గ ఆలయ పరిసర ప్రాంతాల్లోకి ఎవరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. వర్షాలకు ఘనపురం డ్యామ్ పై నుండి ఏడుపాయల్లో మంజీర గలగల పారుతూ పొంగిపొర్లుతూ ఉదృతంగా ప్రవహిస్తుంది. ప్రాజెక్టు పై



నుండి మంజీరా పరవళ్లు తొక్కుతూ నిజాంసాగర్ వైపు పరుగులిడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆలయం ముందు నుండి ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది. ఎల్లాపూర్ బ్రిడ్జి కింది నుండి మంజీర ఉధృతితో ప్రవహిస్తుంది. మంజీర పరివాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఇరిగేషన్ ,రెవిన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. ఏడు పాయలకు వచ్చే భక్తులు రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తి వన దుర్గాదేవిని దర్శించుకొని పూజలు నిర్వహించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# వరద బాధిత కుటుంబాలకు (యస్.ఆర్.ఆర్) ఫౌండేషన్ చేయూత

**భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలోని ఆయా ప్రాంతాలు నీట మునిగిన ప్రాంతాలకు,**

**(ఎస్ ఆర్ ఆర్) అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా వరద బాధితులకు ఆపన్న హస్తంగాఅన్నదాన కార్యక్రమం**

**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**

తెలంగాణ జిల్లాలో విద్యా,వైద్యం,దైవంలో నేనున్నాను అంటు బడుగు బలహీన వర్గాలకి ఆసరాగా నిలుస్తూ కరోన సమయంలో బారిన పడ్డా బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ నడవలేని పరిస్థితులలో ఉన్న వికలాంగులకు ట్రై సైకిళ్ళను ఉచితంగా అందచెయ్యడం, చనిపోయిన పేద కుటుంబాలకు తమ వంతుగా దశ,దిన కర్మలకు బియ్యం,నూనె సహాయాలు, అనారోగ్యంతో హాస్పటల్ లో పడిన బీద కుటుంబాలకు ఆర్థిక సహాయం,వారి స్థితి,గతులపై పర్యవేక్షణ ప్రభుత్వ పాఠశాలలో చదివే బలహీన వర్గాల పిల్లలకు, ఉచిత డ్రెస్సులు,టై,షూజ్ పంపిణీ మరియు పాఠశాలలకు మౌలిక వసతులు సమకూర్చడం గుడుల నిర్మాణం,అన్నదాన కార్యక్రమాలకు ముందడుగు వేస్తూ ఫౌండేషన్ ద్వార తమతో సేవచేస్తున్న కార్యకర్తలకి జీవనోపాది అందిస్తూ ఇలా ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ తెలంగాణ జిల్లాలో ఆపన్న హస్తంగా మారిన మైలారం బిడ్డ (ఎస్ ఆర్ ఆర్) ఫౌండర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.




# మైనర్ బాలికను లోబర్చుకున్న వ్యక్తి రిమాండ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికను పెళ్లి చుసుకుంటానంటూ మాయమాటలు చెప్పి శారరకంగా వాడుకున్న వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా అతనికి సహకరించిన మరో బాలుడిపైన సైతం కేసు నమోదు చేసమన్నారు. వివరాలలోకి వెళ్తే రెంజల్ మండలానికి చెందిన ఓ మైనర్ బాలిక తన కుటుంబ సభ్యులతో బతుకు దెరువు కోసం నిజామాబాద్ కి వచ్చి నివాసిస్తున్నారు. బాలిక ఒక షాప్ లో పనిచేస్తూ కుటుంబానికి చేదోడు వదోడుగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నగరంలోని మిర్చి కాంపౌండ్ కి చెందిన వ్యక్తి, రోజు ఆమో వెంటపడుతూ వేదిస్తూ ప్రేమిస్తున్న, పెళ్లి చేసుకుంట అంటూ మాయమాటలు చేప్పి కరీంనగర్ జిల్లాలోని అతని అమ్మమ్మ ఇంటికి తీసుకుని వెళ్లి అక్కడ ఆమెను లోబర్చుకుని అత్యాచారం చేశాడు. తర్వాత తన కూతురూ కనిపించట్లేదని పోలీస్ స్టేషన్ లో తల్లి ఫిర్యాదు చేయగా, పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నిందితుడుని పోలీసులు పట్టుకున్నారు. విచారణలో బాలిక మైనర్ కావడంతో కేసు నమోదు చేసి ఆ వ్యక్తిని జైలుకు పంపించారు. ఈ అఘత్యానికి పాల్పడ్డ వ్యక్తి, బాలుడు రోజు బైక్ పై జులాయిగా తిరిగుతూ అమ్మాయిల వెంట పడి వేదించే వారని పోలీసులు తెలిపారు.

# అమీన్ పూర్ అక్రమ నిర్మాణల కూల్చివేతలు

**అక్షర విజేత పటాన్చెరు** అమీన్ పూర్ మండలంలోని పలు



చోట్ల హైడ్రా, రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మండలంలోని ఐలాపూర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 119 భూమి కోర్టు పరిధిలో ఉండగా కొందరు వెంచర్ చేసి ప్లాట్లు చేస్తున్నారని ఫిర్యాదులు అందుకున్న హైడ్రా అధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు పోలీసు బందోబస్తు నడుమ ప్లాట్లతో పాటు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అనంతరం అమీన్ పూర్ లోని సర్వే నంబర్ 462 లోని ప్రభుత్వ భూమిలో ఫ్యూజియన్ ప్రైవేటు స్కూల్ లో హైడ్రా సహకారంతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 15 గుంటల్లో నిర్మించిన స్కూల్ గేటు, రూమ్స్, స్టేడియాన్ని జేసీబీలతో పోలీసు బందోబస్తు నడుమ తహశీల్దార్ రాధా, హైడ్రా అధికారులు దగ్గరుండి కూల్చివేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తహశీల్దార్ రాధా తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా : సంజయ్ కుమార్

**అక్షర విజేత, రాయికల్:** రాయికల్ పట్టణ మరియు మండలానికి చెందిన 182 మంది లబ్ధిదారులకు సి.ఎం. సహాయ నిధి ద్వారా మంజూరైన 37 లక్షల 12 వేల రూపాయల విలువగల చెక్కులను రాయికల్ పట్టణం లో ఆర్.ఆర్ గార్డెన్స్ లో మంగళవారం రోజు లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు , పాక్స్ చైర్మన్ లు ,సీనియర్ నాయకులు , తాజా మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

## నర్సాపూర్ కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం:

**మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి**



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయం గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మీడియాతో మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి వెళ్లిపోయిన ఎమ్మెల్యే సునీత రెడ్డి ఎప్పటికీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ద్రోహిగా మిగిలిపోతారణి,నిజమైన కాంగ్రెస్ కార్యక్తలు కాంగ్రెస్ పార్టీ లోనే ఉన్నారని అన్నారు.ఇటీవల హత్నూర , కౌడ్డిపల్లి మండలలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ మిరుద్దంగా కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల పై మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన చెక్కులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అందరికీ సమన్యాయం జరగాలని చెక్కులను విడుదల చేశారాని అన్నారు.పదేళ్లలో విద్యావ్యస్థను నిర్వీర్యం చేసి గురుకులాలపై మాట్లాడే హక్క బిఆర్ఎస్ నాయకులకు లేదని, ఎప్పుడైనా పేద విద్యార్థుల గోస విన్నారా, వసతులు లేవంటే పట్టించుకున్నారా అన్ని ప్రశ్నించారు. గత పదేళ్లలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసింది బీఆర్ఎస్ నాయకులు కాదా అని బిఆర్ఎస్ నాయకులను వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుజాత మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్, శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వన్,నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేశం కౌడ్డిపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస రావు, హత్నూర మండల అధ్యక్షుడు క్రిష్ణ, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, హత్నూర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, రూస్తుంపేట్ ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేకల దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:**రాష్ట్రవ్యాప్తంగా మూడు జిల్లాలలో భారీ ఎత్తున మేకల దొంగతనం చేసి శంకరంపేట (ఏ) పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడినారు. వారు వివిధ జిల్లాలో మొత్తం 16 దొంగతనాలు చేసి, మొత్తం దాదాపుగా వందకు పైగా మేకలను దొంగలించినారు. అట్టి మేకలను అమ్మిన డబ్బులతో ఎవరికి అనుమానం రాకూడదు అని గొర్రెలను కొని తిరిగి వాటిని అమ్మి సొంతగా వాహనాలు కొనుక్కొని దొంగతనం చేయాలని ఉద్దేశంతో ఉన్న సందర్భంలో శంకరంపేట్ పోలీస్ వారికి దొంగలు దొరికినారు.. ఇట్టి దొంగతనాము 11 మంది కలిసి చేయడం జరిగింది అందులో ఆరుగురు పోలీసు వారి యొక్క అదుపులో ఉన్నారు వారి నుండి మొత్తం నాలుగు లక్షల 71,000 నగదును అలాగే తొమ్మిది మేకలను స్వాధీనం చేసుకొని ఈ ఆ ఆరుగురిని కోర్టు ముందు హాజరు పరచడం జరిగింది ఈ నగదును కోర్టులో డిపాజిట్ చేసి బాధితులకు చేరేటట్లు చేయడం జరుగును, మిగతా ఐదుగురు పరారీలో ఉన్నారు. దొంగతనానికి వాడిన రెండు వాహనాలను కూడా పోలీస్ అదుపులో తీసుకోవడం జరిగింది.నిందితులు చిన్న కటికే ఖదీర్ పాషా ముస్లాపూర్, ఎరుకల గోపాల్ గడి పెద్దాపూర్, మహమ్మద్ సాహిద్ సంగారెడ్డి, ఇప్ప మహేందర్ ముస్లపూర్ , ఎరుకల అనిల్ గడి పెద్దాపూర్, మెల్ల అనిల్ కుమార్ గడి పెద్దాపూర్ లుగా పోలీసులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐ రేణుక రెడ్డి పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీసు సిబ్బంది ఉన్నారు.

# భారీ వర్షాల,వరదల నేపథ్యంలో జిల్లా లో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జిల్లా అధికారులతో సమీక్ష..సమావేశం.**

**భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది**

**సీతారం తండ ముంపు గ్రామాన్ని సందర్శించి...బాదితులకు మనోధైర్యాన్ని నింపిన ముఖ్యమంత్రి**

**మరిపెడ - పురుషోత్తమాయ గూడెం జాతీయ రహదారి వరదల కారణంగా కొట్టుకుపోయిన రోడ్లను పరిశీలించిన ముఖ్యమంత్రి**

**ఇండ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు....చనిపోయిన వారికి 5 లక్షల నష్టపరిహారం**

**పది రోజుల వరకు నిత్యావసర సరకులు ఉచితంగా పంపిణీ...కుటుంబానికి పది వేల చొప్పున తక్షణ సహాయం**

**ఆకేరు వాగులో పంటనష్టం అయిన వారికి ఎకరానికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం**

**పశు నష్టం, పంట నష్టం ఇతర వాణిజ్య పంటల నష్టం పై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తాం**

**ఆకేరు వాగు పొంగి ఇండ్లలోని పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులు,సర్టిఫికెట్లు తడిచిపోయినందున ఒకే ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేసి అందరికి నూతన కార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశాలు**

**ఆకేరు ప్రవాహం నీటి నియంత్రణ పై శాస్త్రీయంగా అంచనా వేసి నూతన వంతెనను నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశం**



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి** జిల్లాలో 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు...అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు,జిల్లాలో 4గురు చనిపోయారు.. అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది... 680 మందికి పునరావాసం కల్పించాం..సీతారామతండా లో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు... చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం...ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను సురక్షితమైన ప్రాంతానికు తరలించాలని కలెక్టర్ ను ఆదేశించారు.. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి పదివేల సాయం...జాతీయ విపత్తు గా ప్రకటించాలని ప్రధాని కి లేఖ రాశాం...జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రి ని కోరుతున్నాం...వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి...దోమల నివారణ చర్యలు తీసుకోవాలి..నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్దరించాలి...వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి... వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని హైడ్రా తరహా లో జిల్లా లో ఒక వ్యవస్థ ను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలి...చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం...చెరువు ల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతాం చెరువుల ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలి పెట్టం. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలి...చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి...అక్రమ నిర్మణాల వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయి. ఆక్రమణల తొలగింపునకు పక్కా ప్రణాళిక...స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందు కు రావాలి,ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి అందించాలని తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను యధేచ్చగా కబ్జా చేసిన భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటాం.జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల పరిహారం అందిస్తాం.పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం.వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మిస్థాం.వరదల్లో మృతి చెందిన పశువులకు 50 వేల రూపాయలు...మేకలు... గొర్రెలకు నష్టపరిహారం అందిస్తాం...వరద ప్రవాహంలో 30 వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తాం.ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తాం.హైదరాబాద్ లో హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్ లో కూడా అమలు అమలు చేస్తామన్నారు.

వరద బాధితుల కోసం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఒక్కరోజు మూలవేతనాన్ని విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయం మన్నారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని సాయి సింధు, తన కిట్టి బ్యాంక్ బ్యాలెన్స్ 3వెలు ముఖ్యమంత్రి సహాయనిధి, వరద బాధితుల సహాయార్థం అందజేశారు.రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి అయిన రైల్వే ప్రయాణీకులు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి,ప్రాణ నష్టం తగ్గించిన అధికంగా లేకుండా ముందస్తు ప్రణాలికలతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, వరదలు కారణంగా నష్ట పోయిన వారి వివరాలు తెలుసుకుంటూ క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేస్తూ, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి గారికి జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ...విపత్తులు సంబవించినపుడు నష్ట నివారణ కోసం ప్రత్యేక అన్ని విభాగాలతో ప్రత్యేక కో..ఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లా లో జరిగిన ప్రాణ,పశు ,ఆస్తి,పంట,రోడ్లు,చెరువులు నష్టం యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లా లో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన వారి సేవలు మరువలేనివి అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, సంబ%శీ%ధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి తో గాంధారి రోడ్లకు మహర్దశ

**అక్షరవిజేత,గాంధారి:**పట్టణంలోని రోడ్లు అధ్వానంగా ఉండి పట్టణ ప్రజల ఇబ్బందులను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంగళవారం పంచాయితీ రాజ్ అధికారులతో మాట్లాడి గాంధారి పట్టణ రోడ్ల మరమ్మత్తు పనులకు అయ్యే బడ్జెట్ పై అధ్యయనం చేసి నివేదించాలని కోరగా , మంగళవారం పంచాయితీ రాజ్ ఏఈ పట్టణంలోని నెహ్రూ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా



వరకు, అంబేద్కర్ చౌరస్తా నుండి పోచమ్మ వీధి వరకు,పోచమ్మ వీధి నుండి కమ్మరి వీధి వరకు ,కమ్మరి వీధి నుండి సుభాష్ చౌరస్తా వరకు అంతేకాక పోచమ్మ వీధి నుండి అజిత్ టైలర్ వరకు సుమారు 3 కిలో మీటర్ల బీటి రోడ్డు నిర్మాణం కోసం నివేదికను సిద్ధం చేసి ఎమ్మెల్యే కు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# ట్రాన్స్ఫార్మర్ల రాగి చోరి కి పాల్పడిన దొంగలను పట్టుకున్న పోలీసులు

**నర్సింగ్ రావు పల్లి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పట్టుకున్న పోలీసులు**

**అరెస్ట్ చేసి రిమాడ్ కు ఎస్పి సింధు శర్మ**

**అక్షర విజేత నిజాంసాగర్**కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో సోమవారం నాడు ఎస్సై ,తమ సిబ్బంది తో నర్సింగ్ రావ్ పల్లి చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేస్తూ ఉండగా అయిదుగురు నేరస్తులు ఊబిడీ లింగమయ్య నాని చిత్తారి రమేష్ తురపాటి యేసు దాసరి రాజు తురపాటి అంబయ్య అందరూ ముస్లాపూర్ గ్రామస్తులు, అల్లదుర్గ్ మండలం, మెదక్ జిల్లా నివాసులు పట్టు పడగా, వారిని విచారించగా పైన తెలిపిన అయిదు గురు , వారితో పాటు ఇంకా ఇద్దరు కడమంచి పాపయ్య పప్పెడు డొక్కా పొచయ్య వీరు అందరూ కలిసి మెదక్ కామారెడ్డి జిల్లాలో కల ఎనిమిది పోలీస్ స్టేషన్ పరిధిలో 35 కేసులలో గల 59 ట్రాన్స్ ఫార్మర్ ల నుండి దాదాపు 6 క్వింటాళ్ల కాపర్ వైర్ ను దీని విలువ అందాజ 6 లక్షలు దొంగలించి అందులో కొంత కాపర్ ను మంగళవారం నాడు వార టీవీ ఎక్సెల్ వాహనంపై తమ గ్రామం ముస్లాపూర్ నుండి దెగ్లూర్ కి అట్టి రాగి వైర్ ను వాటిని అమ్మడానికి వెళ్ళు చుండగా మార్గ మధ్యలో



నర్సింగ్ రావ్ పల్లి చౌరస్తా లో వాహనాలు తనిఖీ చేస్తున్న నిజాం సాగర్ ఎస్సై, సిబ్బంది కి దొరకగా, వారిని విచారించగా వారు చేసిన నేరంను ఒప్పుకొనగా, వారిని ఈ రోజు రిమాండ్ కి పంపడం జరిగినది. పాపయ్య ఒక హత్య కేసు లో జైలులో ఉన్నారు., పోచయ్య ఆచూకీ దొరకలేదు, ఇట్టి కేసును ఛేదించిన బాన్సువాడ రూరల్ సి ఐ సత్యనారాయణ గౌడ్ ,నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ , సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ లు వసి, శ్యామ్, రఘు, సంగమేశ్వర్, రాజు, బాలాజీ కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ అభినంధించినారు

# రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని వామపక్షాల నిరసన

**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి**
తోరూరు నుండి నర్సంపేట వైపు వేళ్ళు రోడ్డు అమ్మపురం కాల్వర్టు తెగి రాకపోకలు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వామపక్ష నాయకులు ఆరోపణ చేస్తూ రోడ్డు పై నిరస తెలియజేశారు.గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో తొర్రూరు నర్సంపేట రోడ్డు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతులు చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్ల%శీ% అశోక్ లు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అమ్మాపురం గ్రామం వద్ద తెగిన ప్రధాన రోడ్డు కల్వర్టు వద్ద నేడు నిరసనను తెలియజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తొర్రూర్ నర్సంపేట ప్రధాన రహదారి తెగి నాలుగు రోజులైనా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడంలో మండల అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జోక్యం చేసుకొని రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేసి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు గంభీర ప్రకటనలతో కాలయాపన చేయటం కాకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్లను మరమ్మత్తులు చేసి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు.



అనంతరం వరద తో దెబ్బ తిన్న వరి , మొక్కజొన్న పంటలను బాధిత రైతులతో కలిసి పరిశీలన చేయడం జరిగింది. పంట దెబ్బతిన్న రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఆహార పంటలకు 30 వేలు, వాణిజ్య పంటలకు 50 వేలు నష్టపరిహారాన్ని అందించాలని అన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి అప్పులను రద్దుచేసి కొత్త అప్పులను వెంటనే ఇవ్వాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఓమ బిక్షపతి, సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు గజ్జి యాకయ్య, గణపురం లక్ష్మణ్, కొత్త వెంకట్ రెడ్డి, కిరణ్ కుమార్, జిలకర పరుశరాములు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు...

# నగర అభివృద్ధికి అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలి

**అర్బన్ ఎమ్మెల్యే**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలో రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ విషయంలో మొదటి నుండి హెచ్చరించినా పట్టించుకోలేదని, వర్షాకాలనికి ముందే కాలనిలో కనీసం గుంతలు అయినా పుడ్చాలని చెప్పిన పూర్తి కాకపోవడం పై అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మండిపడ్డారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వివిధ విభాగల మున్సిపల్ ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా రెవిన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగల పై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. బీటీ తో గుంతలు పుడ్చాలని , మున్సిపల్, రెవిన్యూ పెంచి, ఖర్చులు తగ్గించుకొని మున్సిపల్ కి వచ్చే ప్రతి పైసా నగర అభివృద్ధికి ఖర్చు చేయాలని సూచించారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంత అప్ర మత్తంగా ఉండాలని, స్టామ్ వాటర్ లోతట్టు ప్రాంతాలలో తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్నారి అనన్య సంఘటన మనందరిని కల్చివేసిందని అలాంటి సంఘటనలు పునరావృతం కావొద్దని అధికారులను హెచ్చరించారు. నగరంలో శిథిల అవస్థలో ఉన్న ఇళ్ళ పై దృష్టి పెట్టాలని, నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని టౌన్



ప్లానింగ్ వారికీ సూచించారు. కామర్షియల్ భవనాలలో సెల్లార్ పార్కింగ్ ప్రదేశాల్లో వ్యాపారాలు నడపడం వల్ల రోడ్ పైన వాహనాలు నిలపడం ట్రాఫిక్ కు అంతరాయము కల్గుతుందని అటువంటి వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రభాళుతున్న ఈ సమయంలో మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డ్రైనేజీ పూడికలు రోజువారీ దినచర్యగా విధులు నిర్వర్తిస్తూ దోమల బెడద నివారణకు ఆయిల్ బాల్స్, స్ప్రే, ఫాగింగ్ వంటి కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేసారు. కుక్కలు, కోతుల బెడదకు కూడా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్, మున్సిపల్ మేనేజర్ జనార్ధన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సత్యనారాయణ, మున్సిపల్ మురళి,ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తత అవసరం

**– గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి**

అక్షర విజేత రాయపోల్ : వర్షాలు వినాయక విగ్రహాల ఏర్పాటు విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయన రాయపోల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. పోలీస్ సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.



రాబోయే వినాయక చవితి సందర్భంగా పాటించవలసిన విధివిధానాలను తెలియజేశారు. తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐ రఘుపతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్ సెప్టెంబర్ 3** తెలంగాణలోని పలు జిల్లాల్లో మంగళవారం, బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం కొమురంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉందని ఐఎండి ప్రకటించింది. ఇక బుధవారం కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశం ఉందని తెలిపింది.మధ్య విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడి పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉంది. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 31 కిమీ. ఎత్తు వరకు ఆవరించి ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తాంధ్ర, యానం పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 3.1 మొదలుకుని 5.8 కిమీ. మేరకు ఉపరితల ఆవర్తనం రూపొందిందని ఐఎండి పేర్కొంది.

# ప్రజావాణి కి 611 దరఖాస్తులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 ::** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 611 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 149, బి.సి వెల్ఫేర్ శాఖకు సంబంధించి 123, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 94, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 54, ఇతర శాఖలకు సంబంధించి 134 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఆదివాసి మహిళపై అత్యాచారం

**జైనూర్ మండల కేంద్రంలో ఆదివాసిల అందోళన**

**అసిఫాబాద్**ఆదివాసి మహిళ పై అత్యాచారం చేసి చంపే ప్రయత్నం చేసిన. మాక్దుం. అనే వ్యక్తిని ఉరితీయాలని ఆదివాసుల డిమాండ్ చేసారు. కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో. కొమరం భీమ్ చౌక్ వద్ద ఆదివాసీ. యువకులు నాయకులు. పెద్ద ఎత్తున నిరసన ధర్నా చేపట్టారు. ఏజెన్సీలో ఆగని అల్లరిముల దాడులు ఆదివాసీ మహిళ పై అత్యాచారం. చేసి అనంతరం హత్య చేయడానికి పాల్పడిన ఘటన వెలిగులోకి వచ్చింది ఓ ముస్లిం.మాక్దుం అనే వ్యక్తి ఆదివాసీ మహిళను పెళ్లి చేసి మరో ఆదివాసీ మహిళను ఆటోలో ఎక్కించుకొని చెట్ల పొదల్లో తీసుకొని వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడానికి ప్రయత్నించాడు. ఆమె కేకలు వేయడంతో పలువురు ఆదివాసీ నాయకులు కాపాడడానికి వెళ్లగా వారి పై ఇనుప రాడుతో దాడి చేశారు ఇలాంటి మనవమృగలను వెంటనే పొక్స్ చట్టం కింద కేస్ నమోదు చేసి అతనికి ఉరిశిక్ష వేయాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు .బుధవారం ఏజెన్సీ ప్రాంతంలో సంపూర్ణగా బంద్ పాటించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు.

# సఫిల్ గుడా లేక్ పార్క్ ని సందర్శించిన మేయర్

**మల్కాజిగిరి** మల్కాజిగిరి నియోజికవర్గం లోని సఫిల్ గుడా లేక్ పార్క్ లో వినాయక విగ్రహాల నిమార్జనాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి సందర్షించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ రానున్న వినాయక విగ్రహాల నిమార్జనం దృష్టిలో పెట్టుకుని సఫిల్ గుడా చెరువులో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని , ప్రజలకు ఎలాంటి ఇబ్బదులు లేకుండా అధికారులు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.